News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :102 | ఖమ్మం | గురువారం, మే 30, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ప్రభుత్వం ఉన్నట్టా? లేనట్టా?

## మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్?



కాంగ్రెస్ వచ్చింది.. కాటగలిసినం
6 నెలల్లోనే ఆగమయ్యినం
మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్?

వివరాలు 2లో..

# కాకతీయ కళాతోరణం.. చార్మినార్ తొలగింపు!

ఆ రెండు గుర్తులు సామాన్యులపై పెత్తనం చేసే ఆన వాళ్లుగా అభిప్రాయం.. 1969 తొలిదశ ఉద్యమ స్మృతులకు స్థానం

- పోరాటపటిమ జ్వలించేలా రాజముద్ర.. వ్యవసాయం ప్రతిబింబించేలా ఏర్పాటు
- సర్వమతాలకు ప్రతీకగా ఒక గుర్తు.. రాష్ట్ర అధికారిక చిహ్నం, గీతం ఖరారు
- 4 గంటలపాటు సీఎం భేటీ.. పాల్గొన్న భట్టి, కోదండరాం, అందెశ్రీ, కీరవాణి
- చిహ్నంలో మార్పులపై బీఆర్ఎస్ ఆగ్రహం
- రాష్ట్ర గీతాన్ని తెలంగాణ వారితోనే స్వరకల్పన చేసి పాడించాలని డిమాండ్
- గతంలో పాడినవారు ఆంధ్రా వ్యక్తే కదా అంటూ కాంగ్రెస్ ఎదురుదాడి



సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నం ఖరారైంది. రాష్ట్ర గీతం రూపకల్పన పూర్తయింది. ఈ రెండు అంశాలపై బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుదీర్ఘ కసరత్తు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరామ్, రాష్ట్ర చిహ్నాన్ని రూపొందిస్తున్న రుద్ర రాజేశం తదితరులతో సమావేశమై చర్చించారు. ప్రస్తుతం ఉన్న చిహ్నంలో పలు మార్పులు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా.. ప్రస్తుత చిహ్నంలోని కాకతీయ కళాతోరణం, చార్మినార్ గుర్తులను తొలగించారు. కాకతీయుల కాలం అనగానే తెలంగాణ ప్రజలకు సమ్మక్క-సారలమ్మ దేవతలే గుర్తుకువస్తారని, కాకతీయులతోనే సమ్మక్క-సారలమ్మలు పోరాడారనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. ఇక చార్మినార్ అనగానే సామాన్యులను అణచివేసిన నవాబులు గుర్తుకువస్తారని, అందుకే రాష్ట్ర చిహ్నంలో ఈ రెండు గుర్తులను తొలగించాలని నిర్ణయించారు. అదే సమయంలో కొన్ని కొత్త అంశాలను చిహ్నంలో చేర్చనున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1969లో తొలిదశ ఉద్యమం జరిగిందని, నిజానికి తెలంగాణ అనే భావానికి తొలిదశ ఉద్యమమే బీజమని, కానీ.. ఆ ఉద్యమ స్ఫురణకు ఆనవాళ్లు ప్రస్తుత చిహ్నంలో కనిపించడంలేదని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అందుకే నాటి ఉద్యమ స్మృతులను ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం ఉండాలని నిర్ణయించారు. అదే విధంగా సర్వమతాలకు చిహ్నంలో ప్రాధాన్యం కల్పించారు. తెలంగాణ ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం, ప్రజల జీవనాధారం పాడి పంటలు అయినందున.. చిహ్నంలో రైతాంగం ప్రతిబింబించేలా కూడా ఉండాలనే అభిప్రాయం వ్యక్తమైంది. దాంతో దీనిని కూడా చేర్చాలని నిర్ణయించారు. ఇక దేశానికి గర్వకారణమైన అశోకచక్రాన్ని యథాతథంగా ఉంచాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాంచంద్రునాయక్, గండ్ర సత్యనారాయణ, శాసనమండలి సభ్యుడు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బలరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**రెండు వెర్షన్‌లతో రాష్ట్ర గీతం ఖరారు..!**

తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పనపైనా కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణి, రాష్ట్రఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ప్రతిరోజూ పాఠశాలల్లో విద్యార్థులు ప్రార్థనా గీతంగా, ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో

వివరాలు 2లో..

# పాకిస్థాన్ లో అదుపుతప్పి లోయలో పడ్డ బస్సు.. 28 మంది మృత్యువాత!

- బలూచిస్థాన్‌లో బుధవారం తెల్లవారుజామున దుర్ఘటన
- డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమన్న స్థానిక మీడియా
- ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన ప్రధాని షెహబాజ్ షరీఫ్

వివరాలు 2లో..



# కాంగ్రెస్‌తో పర్మినెంట్ పెళ్లేమీ కాలేదు!

పొత్తుపై అరవింద్ కేజ్రీవాల్ ఆసక్తికర వ్యాఖ్య

- ప్రస్తుతానికి బీజేపీని ఓడించడమే తమ ప్రధాన లక్ష్యమన్న కేజ్రీవాల్
- ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని పునరుద్ఘాటన
- బీజేపీ గెలిస్తే యోగి ఆదిత్యనాథ్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని వ్యాఖ్య

వివరాలు 2లో..



# కవితకు ఎదురు దెబ్బ

పరిగణనలోకి ఈడీ అనుబంధ చార్జిషీట్
జూన్ 3న విచారణకు రావాలని సమన్లు
నిందితులంతా రావాలన్న ప్రత్యేక కోర్టు





సీకే న్యూస్ హైదరాబాద్ : లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో సారి ఎదురుదెబ్బ తగిలింది. ఈడీ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుంది. జూన్ 3న చార్జిషీట్ లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎదుట హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో పెట్టనున్నారు. తన వద్ద విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత న్యాయమూర్తి కావేరి భవేజా ఉత్తర్వులను రిజర్వ్ చేశారు. మరో వైపు కవిత బెయిల్ పిటిషన్లపై నిన్న ఢిల్లీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్డు జడ్జి స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వు చేశారు. ఈ క్రమంలో రౌస్ అవెన్యూ కోర్టు మాత్రం ఈడీ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకొని ఇందులో నిందితులుగా ఉన్న వారందరిని విచారణకు పిలవడం హాట్ టాపిక్ గా మారింది.

# కుదరని బేరంలో చిక్కుకొని 16 ఎద్దుల మృతి..

- సూర్యాపేట నుంచి తమిళనాడుకు26 మూగజీవాలతో కంటెయినర్
- మట్టపల్లి చెక్‌పోస్టు వద్ద అడ్డగింత 813గంటలపాటు వాటికి మేత, నీరూ లేదు
- తెరిచి చూస్తే లోపల కళేబరాలే
- తరలిస్తున్నవారికి, పోలీసులకు బేరం కుదరకపోవడమే కారణమా?



వివరాలు 2లో..

# జూన్ 9న వైయస్ జగన్ ప్రమాణ స్వీకారం.. ఎలాంటి అనుమానం వద్దు..!

వారం రోజుల తర్వాత టీడీపీ పీడ రాష్ట్రానికి విరగడ అవుతుందని వ్యాఖ్య
జూన్ 9న సీఎంగా మరోసారి వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని పునరుద్ఘాటన
కౌంటింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ సీపీ ఏజెంట్లకు దిశానిర్దేశం



సీకే న్యూస్ హైదరాబాద్ :ఆంధ్రప్రదేశ్ లో మరోసారి అధికారంలోకి రాబోతున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్ సీపీ) ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.బుధవారం తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కౌంటింగ్ ఏజెంట్ల వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. పార్టీ అధికారంలోకి వచ్చే విషయంలో

వివరాలు 2లో..

# బీఆర్ఎస్ అడ్డగోలు ఖర్చు..

## ఇజ్జత్ సవాల్ గా మండలి బై ఎలక్షన్





సీకే న్యూస్ హైదరాబాద్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అడ్డగోలుగా ఖర్చు చేసింది. ఈ ఎన్నికలను ఇజ్జత్ కా సవాల్ గా తీసుకున్నారు గులాబీ బాస్. ఇందుకోసం పకడ్బందీగా మనీ మ్యాటర్ రన్ అయ్యింది. ఏనుగుల రాకేశ్ (బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి) పేరిట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫాతిమానగర్, వరంగల్ బ్రాంచిలో 00941201000 1606 ఎస్బీ ప్రీమియం అకౌంట్ ను ఈ నెల 4న ఓపెన్ చేశారు. ఇందులోకి పార్టీ ఖాతా నుంచి నేరుగా 20 కోట్లు ట్రాన్స్ ఫర్ చేశారు. ఆ తర్వాత

- ఏనుగుల రాకేశ్ పేరిట ఫాతిమానగర్ యూబీఐలో కొత్త ఖాతా
- పార్టీ అకౌంట్ నుంచే 20 కోట్లు ట్రాన్స్ ఫర్
- మరో రోజు ఐదు కోట్లు.. పార్టీ చెక్కు ద్వారా ఇంకో ఐదు కోట్లు
- ఎంఎల్సీ తాతా మధు అకౌంట్ నుంచి రూ. 50 లక్షలు
- రాజయ్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నుంచి 22 లక్షలు
- వొడితెల, నన్నపనేని ఖాతాల నుంచి ట్రాన్సాక్షన్స్
- 34 సెగ్మెంట్ల ఇన్చార్జిలకు నగదు బదలాయింపు
- పెట్రోల్ బంకులు, కాంట్రాక్టర్లకు, ఏజెన్సీలకూ ట్రాన్స్ ఫర్
- వైట్ ను బ్లాక్ చేసి ఓటర్లకు పంపిణీ
- ఈ నెల 29న ఖాతా మొత్తం ఖాళీ
- కండ్లు మూసుకున్న ఈడీ, ఐటీ!

వివరాలు 2లో..

# ఏపీలో పెన్షన్ సొమ్ము విడుదల... జూన్ 1న పెన్షనర్ల ఖాతాల్లో జమ

- 63.30 లక్షలకు పైగా పెన్షనర్లకు రూ.1,939 కోట్లు విడుదల
- 47.74 లక్షల మందికి ఖాతాల్లో జమ
- మిగిలిన వారికి జూన్ 1 నుంచి 5వ తేదీ వరకు ఇంటింటికీ వెళ్లి పంపిణీ
- ఎన్నికల నియమావళిని పాటిస్తూ పెన్షన్ పంపిణీ



వివరాలు 2లో..

# కాకతీయ కళాతోరణం.. చార్మినార్ తొలగింపు!

- మొదటి పేజి తరువాయి

ప్రారంభ గీతంగా ఆలపించేందుకు అనువుగా 2.30 నిమిషాల నిడివితో ఒక వెర్షన్, 13:30 నిమిషాల నిడివితో రూపొందించిన రెండో వెర్షన్ రికార్డును సంగీత దర్శకుడు కీరవాణి వినిపించారు. ఇంతకుముందు సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి సూచలనకు అనుగుణంగా రెండు వెర్షన్‌లలో చేసిన మార్పులు, చేర్పులతో గీతాన్ని రూపొందించారు. రాష్ట్ర చిహ్నం, రాష్ట్ర గీతాన్ని జూన్ 2న నిర్వహించబోయే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆవిష్కరించనున్నారు.

**రాజముద్రపై రగడ**

తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పులు, రాష్ట్ర గీతం ఆవిష్కరణపై రగడ మొదలైంది. అధికార కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. రాష్ట్ర చిహ్నంలో ప్రజల ఆలోచనలు, ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు, చేర్పులు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదివరకే ప్రకటించారు. ఆ మేరకు పలు మార్పులు చేస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. అయితే రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేసినా, తెలంగాణ గీతాన్ని ఆంధ్రకు చెందిన సంగీత దర్శకునితో స్వరకల్పన చేయించినా సహించేదిలేదని బీఆర్‌ఎస్ నేతలు హెచ్చరిస్తున్నారు. చిహ్నంలో కాకతీయ కళాతోరణం గుర్తును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ బి.వినోద్‌కుమార్ తదితరులు బుధవారం వరంగల్‌లో నిరసనకు దిగారు. ఓరుగల్లు పౌరుషమేంటో చూపిస్తామని హెచ్చరించారు. ఇక అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణ జననీ జయకేతనం గీతాన్ని తెలంగాణ వారితోనే స్వరకల్పన చేసి పాడించాలని బీఆర్‌ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అయితే బీఆర్‌ఎస్ విమర్శలపై కాంగ్రెస్ ఎదురుదాడి ప్రారంభించింది. 2004లో తొలిసారి ఈ పాటను గాయకుడు రామకృష్ణతో కేసీఆర్ రికార్డు చేయించారని, రామకృష్ణ ఆంధ్రాకు చెందిన వ్యక్తే కదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా.. యాదగిరిగుట్ట పునరుద్ధరణ పనులను ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయికి అప్పగించారని, ఆయన కూడా ఆంధ్రా ప్రాంతానికి చెందినవారే కదా? సచివాలయ నిర్మాణ పనులను కూడా మధ్యప్రదేశ్‌కు చెందిన కాంట్రాక్టు కంపెనీకి అప్పగించారు కదా? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులను కూడా వేరే ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్‌తో చేయించారు కదా? అని కాంగ్రెస్ నేతలు తిప్పికొడుతున్నారు. పాట రికార్డు అయ్యాక చివరలో ఈ రాద్ధాంతం చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు.

**రాష్ట్ర చిహ్నంలో కాకతీయ తోరణాన్ని తొలగిస్తే కదనమే..**

రాష్ట్ర అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణాన్ని తొలగిస్తే ఊరుకునేది లేదని బీఆర్‌ఎస్ నేతలు బి.వినోద్‌కుమార్, బస్వరాజు సారయ్య, ఏనుగుల రాకేశ్ హెచ్చరించారు. పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని.. అవసరమైతే న్యాయపోరాటానికి దిగుతామన్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ తూర్పు నియోజక వర్గం పరిధిలోని ఖిలావరంగల్‌లో కాకతీయ కళాతోరణం వద్ద వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిరసనకు దిగారు. మాజీ ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్,

పెద్ది సుదర్శన్‌రెడ్డితో పాటు స్థానిక నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూపొందించిన రాష్ట్ర చిహ్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని చెప్పారు. కళాతోరణాన్ని తొలగిస్తే కాకతీయ పౌరుషాన్ని చూపుతామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సమైక్యవాదని, సమైక్య శక్తులు ఆడించినట్లు ఆడుతున్నారని మండిపడ్డారు. సుపరిపాలన, పాడిపంటలకు, ప్రజా సంక్షేమానికి కాకతీయుల పరిపాలన పెట్టింది పేరన్నారు. స్థానిక పురావస్తు శాఖ అధికారుల ఫిర్యాదుతో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసులు ఖిలావరంగల్‌కు చేరుకొని నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నేతలను బయటకు పంపారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఆందోళన చేసినందుకు వారిపై కేసులు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు.

# కుదరని బేరంలో చిక్కుకొని 16 ఎద్దుల మృతి..

అవి 26 జీవాలు! అందులో 24 ఎద్దులు, రెండు ఆవులున్నాయి! అన్నింటినీ ఒకే కంటెయినర్‌లో కుక్కేసి సూర్యాపేట నుంచి తమిళనాడుకు తరలిస్తున్నారు. ఇదొక్కెత్తయితే.. ఈ తరలింపును అడ్డుకున్న పోలీసులు, ఆ కంటెయినర్‌ను తెరవకుండా 13 గంటలపాటు అలాగే ఉంచారు. మండే ఎండకు లోపల గాలి ఆడక.. మేత లేక.. తాగేందుకు నీరూ లేక ఆ మూగజీవాలు తట్టుకోలేకపోయాయి. చివరికి.. ఆ కంటెయినర్‌ను తెరిచి చూసేసరికి 26 మూగజీవాల్లో 16 మృతిచెందాయి. సూర్యాపేట జిల్లా మఠంపల్లిలో ఈ ఘటన జరిగింది. సూర్యాపేటలో మంగళవారం తెల్లవారుజామున 4గంటలకు మూగజీవాలతో బయలుదేరిన కంటెయినర్‌ను మట్టపల్లి వంతెన చెక్‌పోస్ట్ వద్ద ఉదయం 9: 30కు పోలీసులు నిలిపివేశారు. లోపల మూగజీవాలు ఉన్నట్లు గుర్తించి కంటెయినర్‌ను పక్కన ఆపాలని సూచించారు.

అరగంట తర్వాత మఠంపల్లి ఎస్సై రామాంజనేయులుకు సమాచారం ఇవ్వగా, కంటెయినర్‌ను పక్కన ఉంచాలని ఆదేశించారు. సాయంత్రం వరకూ ఎండలోనే వాహనం నిలిపి ఉంచారు. సాయంత్రం 6 గంటలకు కంటెయినర్‌ను మఠంపల్లి పోలీసస్టేషన్‌కు తరలించాలని ఎస్సై ఆదేశించడంతో సిబ్బంది అక్కడికి తీసుకొచ్చారు. ఆ తర్వాత కూడా రెండు గంటలపాటు చర్చలు సాగించారు. రాత్రి 8 గంటలకు తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన కంటెయినర్ డ్రైవర్ రామచంద్రన్, ఆ ప్రాంతానికే చెందిన దళారులు నటరాజన్, స్వామితోపాటు మరొకరిపై కేసు నమోదుచేసి ఆ వాహనాన్ని నల్లగొండలోని గోశాలకు తరలించారు. అప్పటిదాకా లోపలున్న మూగజీవాలకు కనీసం నీరు కూడా ఇవ్వలేదు. రాత్రి 11గంటలకు నల్లగొండలోని గోశాలకు తరలించి, కంటెయినర్ తెరిచి చూడగా.. అందులో 15 ఎద్దులు మృతి చెందాయి. అప్పటికి మరో రెండు కొన ఊపిరితో ఉన్నాయి. మిగతా తొమ్మిది మూగజీవాలను బుధవారం నల్లగొండ గోశాలలో వదిలారు. తర్వాత సీరియస్‌గా ఉన్న రెండు ఎద్దుల్లో ఒకటి మృతిచెందగా, మరో ఎద్దును మట్టపల్లి గోశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు తెలిపారు. కాగా పోలీసులు, దళారుల మధ్య బేరసారాలు కొలిక్కి రాకపోవడం వల్లే అవి మృత్యువాత పడ్డాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల నిర్లక్ష్యంతోనే ఎద్దులు మృతిచెందాయని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. తాము వాహనాన్ని ఎలా తీసుకువచ్చామో అలానే ఉంచాలని పోలీసులు చెప్పారని, ఫలితంగా గంటల తరబడి కంటెయినర్‌లో నీళ్లు కూడా లేకుండా ఇవ్వకపోవడంతో మూగజీవాలు మృతిచెందాయని కంటెయినర్ డ్రైవర్ రామచంద్రన్ చెప్పాడు. మట్టపల్లి వంతెన వద్ద అక్రమంగా జీవాలను తరలిస్తున్న కేసు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మఠంపల్లి ఎస్సైపై చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులు జిల్లా ఎస్పీ నివేదిక ఇచ్చినట్లు విశ్వసనీయమైన సమాచారం. ఎస్సై రామాంజనేయులు తన మొబైల్ ఫోన్ (గ్రూప్ నంబర్)ను స్టేషన్‌లోని సిబ్బందికి అందజేసి జిల్లా పోలీస్ కార్యాలయానికి వెళ్లి సంజాయిషీ ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిపై ఎస్పీ సీరియస్ అయినట్లు తెలిసింది.

### అదిరేలా ఆవిర్భావం .. రాష్ట్ర లోగోకు తుదిరూపు

- మొదటి పేజి తరువాయి

చెందిన రుద్ర రాజేశం రాష్ట్ర అధికారిక లోగోను సిద్ధం చేస్తున్నారు. లోగోకు తుదిరూపు వచ్చినట్టు సమాచారం. ఈ మేరకు కళాకారుడు రాజేశం మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, జేఏసీ నేత రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు సీఎంతో సమావేశమై లోగో తుదిరూపుపై చర్చించారు. పోరాటాలు, త్యాగాలు ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం రూపు దిద్దుకున్నట్టు సమాచారం. అందె శ్రీ రచించిన జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. కీరవాణి సంగీత దర్శకత్వంలో ఈ గీతం సిద్ధమవుతోంది. దీనిని ఈ రెండింటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 2న పరేడ్ గ్రౌండ్ లో జరిగే అధికారిక కార్యక్రమంలో విడుదల చేయనున్నారు. పరేడ్ గ్రౌండ్ లో జరిగే ఉత్సవాలకు దాదాపు 20వేల మందికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకోసం షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల క్యాంపుల ఏర్పాటు కూడా చేస్తున్నారు. తాగునీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్ఈడీ స్క్రీన్ లు, కార్యక్రమ లైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేశారు. జూన్ 2 న సాయంత్రం ట్యాంక్ బండ్ పై సాంస్కృతిక కార్యక్రమాలు, కార్నివాల్, బాణ సంచా లేజర్ షోలను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు సాగుతున్నాయి. ఉత్సవాలకు హాజరయ్యే వారి కోసం ఫుడ్, గేమింగ్ స్టాళ్ళను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరవుతారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ' పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ప్రభుత్వం ఉన్నట్టా? లేనట్టా?

రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా? లేనట్టా? అని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్?ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. 'విత్తనాల కోసం రైతులు ఇబ్బందులు పడుతుంటే సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి జాడేది? ఎన్నికల ప్రచారంలో తిరగడం తప్ప.. ఎన్ని ఎకరాలకు విత్తనాలు అవసరమో లెక్కలేదా? నిన్న ధాన్యం అమ్ముకుందామంటే కొనేటోడు లేడు.. నేడు విత్తనాలు కొందామంటే అమ్మేటోడు లేడు. పాలన పూర్తిగా పడకేసిందని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి. సాగునీళ్లు ఇవ్వడం చేతకాక పంటలు ఎండగొట్టారు. ఇప్పుడు విత్తనాలు అందించే విజన్ కూడా లేదా? తెల్లవారుజామున 4 గంటలకు లైన్‌లో నిలబడితే.. సాయంత్రం 4 గంటల వరకూ విత్తనాలు ఇవ్వలేరా? దేశం కడుపునింపే స్థాయికి ఎదిగిన తెలంగాణలో అన్నదాతకే తిండితిప్పలు లేకుండా చేస్తరా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఆగం చేస్తరా? ఇప్పటికైనా సరిపడా విత్తనాలు స్టాక్ తెప్పించాలి. బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా కళ్లెం వేయాలి. కాంగ్రెస్ వచ్చింది.. కాటగలిసినం. అన్నదాతలను ఇంకా అరిగోస పెట్టకండి. లేదంటే రైతుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చవిచూడక తప్పదు' అని కేటీఆర్ ట్విట్టర్?వేదికగా హెచ్చరించారు

# బీఆర్‌ఎస్ అడ్డగోలు ఖర్చు..

- మొదటి పేజి తరువాయి

మాజీ ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, వొడితెల సతీశ్ కుమార్ ఖాతాల నుంచి రాకేశ్ రెడ్డి కొత్తగా ఓపెన్ చేసిన ఖాతాలో జమయ్యాయి. ఇతర వ్యాపారులు సైతం ఈ ఖాతాకు డబ్బులు బదిలీ చేశారు. నూక యశ్వంత్ అనే వ్యక్తి ఖాతా నుంచి ఐదు కోట్ల రూపాయలు ఈ నెల 15న ట్రాన్స్ ఫర్ అయ్యాయి. మొత్తంగా 31,92,60,952 రూపాయల ట్రాన్సాక్షన్ ఈ ఖాతా నుంచి సాగాయి. ఈ నెల 4న ఓపెన్ అయిన ఈ ఖాతా నుంచి 28వ తేదీ వరకు చురుకుగా లావాదేవీలు కొనసాగాయి. తర్వాత ఈ ఖాతా డీయాక్టివ్ అయ్యింది.

**డబ్బుల ఖర్చు ఇలా..**

ఏనుగుల రాకేశ్ రెడ్డిని ఎలాగైనా గెలిపించుకోవాలని ప్లాన్ చేసిన బీఆర్‌ఎస్ భారీ ఎత్తున నగదును ఎగజల్లినట్టు ఈ ట్రాన్సాక్షన్ స్టేట్ మెంట్లను చూస్తే అర్థమవుతుంది. ఈ ఖాతా నుంచి పెట్రోల్ బంకులు, చికెన్ సెంటర్లు, వైన్స్ షాపులకు నగదు బదిలీ జరిగింది. ఈ మేరకు వారు దావత్ లకు కావాల్సిన సరుకులను సమకూర్చారు. పోలీసుల తనిఖీల నుంచి తప్పించుకునేందుకు స్థానికంగా ఉండే రైసు మిల్లులు, ఏజెన్సీలు, కన్ స్ట్రక్షన్ కంపెనీలనూ బీఆర్‌ఎస్ లీడర్లు వాడుకొన్నారు. వాటికి నగదు బదిలీ చేయించుకొని స్థానికంగా పంపిణీ చేసినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా కొందరు ఇన్ చార్జిల ఖాతాల్లోకి నేరుగా డబ్బు ట్రాన్స ఫర్ అయ్యాయి. వాటిని వారు తమ కార్యకర్తలు, నాయకుల ద్వారా పంపిణీ చేయించారని సమాచారం. ఏది ఏమైనా అధికారంలో లేకున్నా ఒకే ఒక్క ఎమ్మెల్సీ స్థానం కోసం బీఆర్‌ఎస్ దాదాపు 32 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గమనార్హం.

**అధికారంలో లేకున్నా..**

బీఆర్‌ఎస్ అధికారం కోల్పోయి దాదాపు ఆరు నెలలవుతోంది. ఈ సమయంలో పలు సంస్థలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ డబ్బును ఎక్కడి నుంచి సమకూర్చారు..? వారికి ఆ పైసలు ఎక్కడి నుంచి వచ్చాయన్నది అంతుచిక్కడం లేదు. ఈ నెల 22న రాజయ్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి( మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యకు సంబంధించింది) నుంచి ఏకంగా 22 లక్షలు రాకేశ్ రెడ్డి ఖాతాలో జమయ్యాయి. 21వ తేదీన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఖాతా నుంచి 30 లక్షలు క్రెడిట్ అయ్యాయి. ఎమ్మెల్సీ తాతా మధు ఖాతా నుంచి ఈ నెల 20న 57 లక్షల 50 వేల రూపాయలు రాకేశ్ రెడ్డి ఖాతాలో క్రెడిట్ అయ్యాయి. వీరితో పాటు పలువురు వ్యాపారులు, కాంట్రాక్టర్లు కూడా ఈ ఖాతాలో డబ్బులు జమ చేయడం విశేషం.

**ఈడీ, ఐటీ ఏం చేస్తున్నాయ్!**

సాధారణంగా 25 లక్షల రూపాయలకు మించి ట్రాన్సాక్షన్స్ చేస్తే ఆ రోజు అకౌంట్ ఫ్రీజ్ అవుతుంది. కోటి రూపాయల ట్రాన్సాక్షన్ దాటితే ఐటీ శాఖ నోటీసులు జారీ చేస్తుంది. ఆ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పే వరకు క్లియరెన్స్ ఇవ్వదు. అలాంటింది కోట్లాది రూపాయల ట్రాన్సాక్షన్స్ జరిగినా ఈ అకౌంట్ ను ఐటీశాఖ పట్టించుకోక పోవడం మిస్టరీగా మారింది. లక్షలాది రూపాయలు ఖాతాల్లోకి బదిలీ అవుతున్నా.. ఈ డబ్బు ఎక్కడిది..? ఎందుకు ఇస్తున్నారనే విషయమై ఈడీ ప్రశ్నించకపోవడంపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.

దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు బీఆర్ఎస్ పై ఈసీకి కంప్లయింట్ చేశారు. బీఆర్ఎస్ ఖాతా నుంచి రూ. 30 కోట్లు ట్రాన్స్ ఫర్ అయ్యాయని, పార్టీ అధికారిక ఖాతా నుంచి ఎందుకు బదిలీ చేసిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. యాక్షన్ తీసుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఉన్నటువంటి అకౌంట్లు సీజ్ చేసి డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. డబ్బులు పంచి ఈ ఎన్నికలో గెలవాలని ప్రయత్నించిన ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# అదిరేలా ఆవిర్భావం ..రాష్ట్ర లోగోకు తుదిరూపు

- మొదటి పేజి తరువాయి

సమావేశమై లోగో తుదిరూపుపై చర్చించారు. పోరాటాలు, త్యాగాలు ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం రూపు దిద్దుకున్నట్టు సమాచారం. అందె శ్రీ రచించిన జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. కీరవాణి సంగీత దర్శకత్వంలో ఈ గీతం సిద్ధమవుతోంది. దీనిని ఈ రెండింటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 2న పరేడ్ గ్రౌండ్ లో జరిగే అధికారిక కార్యక్రమంలో విడుదల చేయనున్నారు. పరేడ్ గ్రౌండ్ లో జరిగే ఉత్సవాలకు దాదాపు 20వేల మందికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకోసం షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల క్యాంపుల ఏర్పాటు కూడా చేస్తున్నారు. తాగునీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్ఈడీ స్క్రీన్ లు, కార్యక్రమ లైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేశారు. జూన్ 2 న సాయంత్రం ట్యాంక్ బండ్ పై సాంస్కృతిక కార్యక్రమాలు, కార్నివాల్, బాణ సంచా లేజర్ షోలను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు సాగుతున్నాయి. ఉత్సవాలకు హాజరయ్యే వారి కోసం ఫుడ్, గేమింగ్ స్టాళ్ళను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరవుతారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ' పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కాంగ్రెస్‌తో పర్మినెంట్ పెళ్లేమీ కాలేదు!

కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ పొత్తు శాశ్వతం కాదని... లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు మాత్రమే తాము ఒక్కటయ్యామన్నారు. బుధవారం 'ఇండియా టుడే' రాజ్ దీప్ సర్దేశాయ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... జూన్ 4న లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 'ఆమ్ ఆద్మీ పార్టీకి కాంగ్రెస్‌తో పర్మినెంట్ పెళ్లేమీ జరగలేదు. ప్రస్తుతానికి బీజేపీని ఓడించడమే మా లక్ష్యం. ప్రస్తుతం నియంతృత్వం, గూండాగిరిని అంతం చేయడమే మా పాలన లక్ష్యం' అన్నారు. ఢిల్లీలో 7 లోక్ సభ స్థానాల్లోనే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నట్లు తెలిపారు. పంజాబ్‌లో మాత్రం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రత్యర్థులుగా బరిలోకి దిగాయని గుర్తు చేశారు. పంజాబ్‌లో బీజేపీకి ఎలాగూ మనుగడ లేదన్నారు.

**రాజీనామా చేసే ప్రసక్తి లేదు**

మద్యం పాలసీ కేసులోని మనీ లాండరింగ్ వ్యవహారంలో తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తి లేదని కేజ్రీవాల్ పునరుద్ఘాటించారు. అయితే తాను సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ మాత్రమే కోరుకుంటోందన్నారు. బీజేపీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే మాత్రం దేశంలో ప్రముఖ రాజకీయ నేతలంతా జైళ్లలోకి వెళ్లడం ఖాయమన్నారు. ఇంకా చెప్పాలంటే పుతిన్ సారథ్యంలో రష్యాలో పరిస్థితి ఎలా ఉందో.. దాదాపు అదే పరిస్థితి భారత్‌లో వస్తుందన్నారు.

తమ పార్టీకి చెందిన నేతలు సత్యంద్ర జైన్, మనీష్ సిసోడియాలు బీజేపీలో చేరితే వెంటనే బెయిల్ వస్తుందని... బీజేపీ నేతల నుంచి సందేశాలు వెళ్లినట్లు తన వద్ద సమాచారం ఉందన్నారు. స్వాతి మాలివాల్ ఘటనపై స్పందించేందుకు కేజ్రీవాల్ నిరాకరించారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ రాజకీయ జీవితం ముగిసిపోతుందని జోస్యం చెప్పారు. అమిత్ షా ప్రధాని కావడం ఖాయమన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో కౌంటింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కేంద్ర ఎన్నికల సంఘం సూచనలు

ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 4న ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి హింసాత్మక ఘటనలకు తావులేకుండా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఈసీ ఉన్నతాధికారులు ఢిల్లీ నుంచి పలుమార్లు సమీక్షలు నిర్వహిస్తున్నారు. సీఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టేలా ఎన్నికల కమిషన్‌లోని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్ వ్యాస్ సమీక్ష జరిపారు. త్వరితగతిన... కచ్చితమైన ఫలితాల ప్రకటన, శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా చేసిన ఏర్పాట్లపై ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆరా తీశారు. సమీక్షలో ఏపీ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా, రాష్ట్ర పోలీస్ నోడల్ అధికారి ఏడీజీ శంకబ్రత బాగ్చి సహా అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు హాజరయ్యారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఇతరులను అనుమతించవద్దని సీఈసీ అధికారులు తెలిపారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్ సిస్టం, భద్రతా వ్యవస్థలో లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. హింసాత్మక ఘటనలు జరగవద్దని ఎస్పీలను ఆదేశించింది. పల్నాడు, రాయలసీమ ప్రాంతాల్లోని కొన్ని ప్రాంతాల్లో హింస చెలరేగిన విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న ఈసీ... తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# పాకిస్థాన్ లో అదుపుతప్పి లోయలో పడ్డ బస్సు.. 28 మంది మృత్యువాత!

పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 28 మంది మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. బలూచిస్థాన్‌లో బుధవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. 54 మంది ప్రయాణికులతో బస్సు దక్షిణ బలూచిస్థాన్‌లోని టర్బాట్ నగరం నుంచి ఉత్తరాన 750 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజధాని క్వెట్టాకు బయల్దేరింది. ఈ క్రమంలో కొండ ప్రాంతంలో మలుపు వద్ద బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ సహా మొత్తం 28 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సుమారు 22 మంది వరకు ప్రయాణికులకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హెలికాప్టర్‌లో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరోవైపు ఈ ఘటనపై ఆ దేశ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# ఏపీలో పెన్షన్ సొమ్ము విడుదల... జూన్ 1న పెన్షనర్ల ఖాతాల్లో జమ

- మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో జూన్ నెలకు సంబంధించిన సామాజిక భద్రతా పెన్షన్ల సొమ్ము విడుదలైంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 65.30 లక్షలకు పైగా పెన్షనర్లకు రూ.1,939.35 కోట్లు విడుదల చేసినట్లు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. ఈ మొత్తాన్ని జూన్ 1న నగదు బదిలీ ద్వారా 47.74 లక్షల మంది ఖాతాల్లో పెన్షన్ సొమ్ము జత చేస్తామని వెల్లడించారు. మిగిలిన వారికి జూన్ 1 నుంచి 5వ తేదీ మధ్య ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తామన్నారు.

ఎన్నికల నియమావళిని పాటిస్తూ పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ల నుంచి ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1న గ్రామ, వార్డు సచివాలయాల్లో పెన్షన్లు పంపిణీ చేసిన ప్రభుత్వం, మే నెలలో బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసింది. ఈసారి బ్యాంకు ఖాతాల్లోనే వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# జూన్ 9న వైయస్ జగన్ ప్రమాణ స్వీకారం.. ఎలాంటి అనుమానం వద్దు..!

- మొదటి పేజి తరువాయి

ఎలాంటి అనుమానం లేదన్నారు. జూన్ 9న సీఎంగా మళ్లీ వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని పునరుద్ఘాటించారు. వారం రోజుల తర్వాత రాష్ట్రానికి టీడీపీ పీడ విరగడవుతుందని వ్యాఖ్యానించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు తమకే పడ్డాయని టీడీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నా తాము మాత్రం ఫలితాల ముందు తాత్కాలిక ఆనందాల జోలికి వెళ్లడం లేదని చెప్పారు. అయితే కౌంటింగ్ రోజు పార్టీ ఏజెంట్లంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలని కోరారు. ప్రత్యర్థి పార్టీల ఏజెంట్ల ఆటలు సాగనివ్వరాదని పేర్కొన్నారు.

## అప్పుల ఊబిలో పంచాయతీ కార్యదర్శులు

- ఖాళీగా గ్రామ పంచాయతీల ఖాతాలు
- పత్తాలేని స్పెషల్ ఆఫీసర్లు
- పంచాయతీ నిర్వహణకు ఇబ్బందులు
- కార్యదర్శులపై పని భారం




**సి కె న్యూస్ :**ఈ ఏడాది జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఫిబ్రవరిలో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. వివిధ శాఖలకు చెందిన వారిని స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం నియమించింది. వారిలో కొందరికి గ్రామ పాలనపై ఎలాంటి అవగాహన లేక పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వారికి గ్రామ పాలన, నిధుల విషయంలో స్పష్టత లేకపోవడంతో గ్రామ పాలన పడకేసింది. దీంతో గ్రామ పంచాయతీల ఖాతాలు ఖాళీ అయ్యాయి. కనీసం కరెంట్ బిల్లులు,బోరు మరమ్మతులు,ట్రాక్టర్లకు డీజిల్ కొనలేని పరిస్థితులు షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్నాయి.సర్పంచుల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి గ్రామ పాలన వెళ్లింది. వారికి నిధులు, విధులపై స్పష్టత లేక.. రావడం, పోవడం తప్పా ప్రత్యేకాధికారులు చేసిందేమీ లేక కార్యదర్శులకే పని భారమౌతోంది. ఆర్థిక పరమైన సమస్య వచ్చినప్పుడు స్పెషల్ ఆఫీసర్లు చేతులెత్తేయడంతో అప్పులు చేసి మరీ కనీస అవసరాలు తీర్చేందుకు పంచాయతీ కార్యదర్శులు నానా తంటాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి గ్రామ పాలనను కొనసాగిస్తున్నారు. గ్రామ సిబ్బందికి నెలల కొద్దీ జీతాలు రాకపోవడంతో సొంతంగా డబ్బులు ఇచ్చి ప్రభుత్వం నుంచి వచ్చినప్పుడు తీసుకునే పరిస్థితి నెలకొన్నదని పంచాయతీ కార్యదర్శులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతోందని, ప్రభుత్వం సమయానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

**సమయానికి నిధులు రాక...**

15 వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ ఇచ్చే నిధులు, పన్నుల వసూళ్ల పంచాయతీలకు ముఖ్యమైన ఆర్థిక వనరులు. చాలా కాలంగా ఎస్ఎఫ్సీ (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) నిధులు రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం నేరుగా జనాభాకు అనుగుణంగా పంచాయతీకి ఇచ్చే నిధులు ప్రత్యేకపాలన ప్రారంభమైనప్పటి నుంచి రావడం లేదు. పన్ను వసూళ్ల అవుతున్నా ఖర్చులు పెరగడంతో మెయింటెనెన్స్ తప్పా మిగులు ఏమీ ఉండడం లేదు. ఇక మాకేం సంబంధం లేదన్నట్లు గా స్పెషల్ ఆఫీసర్లు కనీసం పంచాయతీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక పని బారం పడుతుంది. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేస్తే ఉత్సాహంగా పని చేసుకుంటామని కార్యదర్శులు అంటున్నారు.

## ఈనెల 31 లోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసుకోవాలి....జిల్లా కలెక్టరు హనుమంత్ కే. జండగే





**సి కే న్యూస్ (సంపత్) మే 29:**ఈనెల 31 లోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే. జండగే అధికారులను ఆదేశించారు.బుధవారం నాడు ఆయన పోచంపల్లి మండలం శివారెడ్డిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. కొనుగోలు పూర్తి కావస్తున్నందున బుధవారం రోజున కొనుగోలు కేంద్రాన్ని మూసివేయాలని, జిల్లా వ్యాప్తంగా ఈనెల 31 లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రామలింగాలపల్లి గ్రామంలోని కన్యకాపరమేశ్వరి రైస్ మిల్లులో ధాన్యం అన్ లోడింగ్ పనులను పరిశీలించారు.త్వరగా ధాన్యం అన్లోడ్ చేసుకొని తిరిగి లారీలను పంపాలని, ట్రక్ షీట్లను వెంటనే నమోదు చేయాలని, రైతుల ఖాతాలలో డబ్బులు త్వరగా అయ్యేలా చూడాలని ఆదేశించారు.వెంట సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపికృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

## ముగిసిన డిస్ట్రిక్ట్ లెవల్ కుంగ్ ఫు,కరాటి పోటీలు.

- కట్టాస్, ఫైట్ లో షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు ప్రతిభ.




**షాద్ నగర్ అర్బన్ సి కే న్యూస్:**న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్, మాస్టర్స్ బాల్ రాజ్, అహ్మద్ ఖాన్(బ్రూస్ లీ)ల ఆధ్వర్యంలో బుధవారం డిస్ట్రిక్ట్ లెవల్ పోటీలను స్థానిక ఠాగూర్ హై స్కూల్లో నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో అహ్మద్ ఖాన్(బ్రూస్ లీ)చిన్నారులు కట్టాస్, ఫైటింగ్ లో మొదటి, రెండవ స్థానంలో నిలిచి అందరిని దృష్టిని ఆకర్షించారు.ఈ పోటీలలో వివిధ జిల్లాల నుండి చిన్నారులు పాల్గొని వారి ప్రతిభను చాటారు.అనంతరం బాల్ రాజ్ మాస్టర్ అహ్మద్ ఖాన్(బ్రూస్ లీ)మాస్టర్ ను ఘనంగా సన్మానించారు.

# మల్లూరు ఇసుక రీచ్ లో వివాదాలు.!

- "భారీగా నిలిచిపోయిన ఇసుక లోడు లారీలు లబోదిబోమంటున్న డ్రైవర్లు"
- "సంబంధిత శాఖ అధికారుల అతి ఉత్సాహం వలనే మల్లూరు ఇసక క్వారీలో వాగ్వాదాలు ఏర్పడ్డాయని పలు ఆరోపణలు.?"
- "రైజింగ్ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఈ తగాదాలు అన్నట్టుగా పలు రకాల ఊహాగానాలు.?"



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని మల్లూరు గ్రామంలో ఉన్నటువంటి ఇసుక క్వారీలో కాంట్రాక్టర్లకు మరియు గ్రామస్తులకు మధ్య గొడవ. కారణంగా భారీగా నిలిచిపోయిన ఇసుక లోడు లారీలు. ప్రభుత్వం ముందుగా ఇసుక సొసైటీ ఫైలను ఒక కాంట్రాక్టర్ కి మంజూరు చేసి పలు రకాల కారణంగా ఆ ఫైలును మరల వేరే కాంట్రాక్టర్ కు అందించినందుకే, అల్లర్లు మొదలయ్యాయి అన్నట్టుగా గ్రామస్తుల ఆరోపణ. ఇసుక సొసైటీలో జరిగే అల్లర్లు కాస్త గ్రామస్తుల వ్యక్తిగత కక్షలుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున. మల్లూరు ఇసుక క్వారీ విషయంలో అధికారులు శ్రద్ధ వహించి అంతు చిక్కని ప్రశ్నకు సమాధానం వెతికే మార్గం ఏర్పరచాలని ప్రభుత్వాన్ని మల్లూరు గ్రామస్తులు కోరారు.

# పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ పట్ల పూర్తి అవగాహన పొందాలి....





- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంత్ కే.జెండగే

**సి కే న్యూస్ (సంపత్) మే 29:**పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ పట్ల పూర్తి అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులకు సూచించారు.బుధవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో కౌంటింగ్ ఎ.ఆర్.ఓలు.,కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ సూపర్వైజర్లకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ..జూన్ 4 తేదీన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా జరిగే కౌంటింగ్ ప్రక్రియలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ప్రత్యేక హాలులో పోస్టల్ బాలెట్ లెక్కింపు కోసం 14 టేబుల్స్ ద్వారా లెక్కింపు జరుగుతుందని, ప్రతి టేబుల్ కు తహాశీలుదారు స్థాయి ఎ.ఆర్.ఓ ., ఒక కౌంటింగ్ సూపర్వైజరు, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్ సూపర్వైజర్లు నియమించడం జరిగిందని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ విధానంలో పోలింగ్ విధులలో వున్న సిబ్బంది,అలాగే హొమ్ ఓటింగ్ రెండు రకాలు ఉంటాయని,అలాగే ఇటిపిబిఎస్ (ఎలక్ట్రానిక్ ట్రాన్సిమిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సర్వీస్) సర్వీసు ఓట్లను లెక్కించడం జరుగుతుందని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని, అందుకోసం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై పూర్తి అవగాహన పొందాలని, ఏమైనా అనుమానాలుంటే మరొకసారి అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ రోజున ఉదయం 6.00 గంటల వరకు మీకు కేటాయించిన టేబుల్స్ వద్ద హాజరు కావాలని, లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, పక్కాగా నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా స్థాయి ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాధరెడ్డి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలి.

- విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం అడ్మిషన్లు ఉచితంగా కల్పించాలి.
- జర్నలిస్టుల పిల్లలకు రాయితీలు ఇవ్వాలి.
- ఎస్ ఎఫ్ ఐ, పీ డి ఎస్ యు, టి పీ ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 29,**ఐక్య వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా కు జిల్లాలో ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని, రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వీ, జిల్లా పిడిఎస్ యూ జిల్లా కోశాధికారి గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు, టీపిఎఫ్ జిల్లా నాయకులు ఎట్టి ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిహెచ్ రామ్ చరణ్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని నీరుగారుస్తూ యదేచ్ఛగా ఫీజులు వసూళ్ల చేస్తున్నార్నారనీ, ప్రతీ యేటా 15 నుండి 30 శాతం ఫీజులు పెంచుతున్నారనీ, పేద విద్యార్థుల



తల్లిదండ్రులను పీడిస్తున్నాయరనీ, విద్యా హక్కు చట్టం – 2009 ప్రకారం పేద విద్యార్థులకు ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం అడ్మిషన్లు ఉచితంగా కల్పించాలని, ఎక్కడా ఉచితంగా ఇవ్వట్లేదని, జర్నలిస్టుల పిల్లలకు రాయితీ కల్పించాలని కోరారు. ఫీజుల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఓకే సారీ పల్లెర్ల గ్రామంలో కుక్కల బీభత్సం

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**వృద్ధుడు తాదూరి సాయిలు పై దాడి పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్,గ్రామ సెక్రెటరీ.



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామంలో ఈ రోజు తాందూరి హంసపాదం తన ఇంటి వద్ద ఆరుబయట పడుకున్న సమయం లో ముక్కు ముడిగా వచ్చిన కుక్కలు ఒక్కసారి గా అతనిపై దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో అతనికి తీవ్రంగా గాయపరచడం జరిగింది..

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లెర్ల గ్రామంలో కుక్కలు బీభత్సం విపరీతంగా పెరిగింది. ఇదివరకు చిన్న పిల్లలను,పెద్దవలను గాయపడిన సందర్భాలు కూడా చాలా ఉన్నాయి. ఊరిలో కనీసం 400 కుక్కలు ఉన్నాయి. ఒక పది కుక్కలు వెర్రిలేచి తిరుగుతున్నాయి. ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రజలు ఇంట్లో నుంచి ఒంటరిగా బయటకు వెళ్లాలన్నా భయపడుతున్నారు. బండి మీద వెళుతుంటే కుక్కలు వెంబడి పడుతున్నాయి. గొర్రెలు మేకల మంద కాద కూడా కుక్కలు బీభత్సం సృష్టిస్తున్నాయి.. అధికారులకు ఫోన్ చేస్తే మాకు సంబంధం లేదన్నట్టు మాట్లాడుతున్నారు. కాబట్టి గ్రామంలో ఉన్న స్థానిక ఎంపిటిసి జడ్పీటీసీ అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకొని ప్రజలను కాపాడవలసిందిగా కోరుచున్నాము.

పేద కుటుంబం అయినా తాదూరి సాయిలు ను కుక్కల దాడిలో తీవ్రమైన గాయ పడ్డాడు కాబట్టి ప్రభుత్వం తరఫున అతని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాను..

## తెలంగాణ రాజముద్రలో బతుకమ్మ చిహ్నాన్ని చేర్చాలని సీఎం రేవంత్రెడ్డి కి స్పీడ్ పోస్ట్ ద్వారా వినతిపత్రం పంపించిన మంచన మల్లేశం...



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) మే 29,**తెలంగాణరాష్ట్రముఖ్యమంత్రి అనుముల రేవంత్రెడ్డి కి

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వ చిహ్నంలో బతుకమ్మ చిహ్నంను చేర్చాలని యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణానికి చెందిన సామాజిక వేత్త, మంచన మల్లేశం. ఆలేరు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లోబుధవారం స్పీడ్ పోస్ట్, జి మెయిల్ ద్వారా వినతిపత్రం పంపించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అందరు కష్టపడ్డారని , అందరి సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం సాధించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ విడిపోయిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రాజముద్ర లేదు. పూర్ణ కుంభం వున్న రాజముద్ర విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి కొత్తగా ఏర్పడ్డ కె.సి.ఆర్ ప్రభుత్వం వరంగల్ కాకతీయ కళాతోరణం, హైద్రాబాద్లోని చార్మినార్లతో తెలంగాణ రాజముద్రను తయారు చేయించారు. కానీ ఇందులో కాకతీయ కళాతోరణం, చార్మినార్ కంటే ముందు పూర్వకాలం నుండి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజించే ఆచారం, దానిని ఒక పండుగలా ప్రకృతిని ఆరాధించే విధంగా తెలంగాణ ప్రజలు జరుపుకుంటారు. గత ప్రభుత్వ కాలంలో బతుకమ్మను గిన్నిస్ రికార్డులో కూడా నమోదు చేశారు. ఇంకా తెలంగాణ రాష్ట్ర సాధనలో బతుకమ్మ తెలంగాణ ప్రజలకు పోరాటానికి ఊతమిచ్చింది. ఇంకా బతుకమ్మకు చరిత్ర ఎంతో ఉన్నది. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కాకతీయ కళాతోరణం, చార్మినార్తో పాటు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ రాజముద్రలో బతుకమ్మ చిహ్నం చేర్చినట్లయితే రాబోయే తరాలకు చిరస్థాయిగా గుర్తుండి పోతుందని మంచన మల్లేశం తెలిపారు.



**సి కె న్యూస్ :**ఈ రోజు చిట్టమూరు మండల సర్వసభ్యసాదారణ సమావేశం మండల ఉపాధ్యక్షులు బద్దిగ వెంకటరమణయ్య అధ్యక్షతన జరిగింది.సమావేశంలో %గ్రూజ%,వివిధ శాఖల అధికారులు,%వ్రూజ% లు, సర్పంచులు,పంచాయతీ సెక్రటరీ లు,పాల్గొనడం జరిగింది.

# అన్ని పాఠశాలల విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందాలి...





- జిల్లా కలెక్టర్, డాక్టర్ ప్రియాంక అల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 29,** బుధవారం కొత్తగూడెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద్ ఖని నందు గల బుక్స్ గోడౌన్ నందు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ పాఠ్యపుస్తకాల పంపిణీ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకి రావలసిన అన్ని పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని, బుధవారం నుంచి అన్ని మండల కేంద్రాలకు అన్ని పాఠ్య పుస్తకాలు సరఫరా అవుతాయని, పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులం దరికీ పాఠ్య పుస్తకాలను అందజేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేశామని తెలియజేశారు.

మొత్తం నాలుగు లక్షల 1,46,280 పాఠ్య పుస్తకాలను మండల కేంద్రాలకు చేరుకొని, అక్కడ నుండి అన్ని పాఠశాలలకు ఈ వారంలో చేరుకుంటాయని అన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా కొత్తగూడెం మండలానికి చెందిన పాఠ్య పుస్తకాలను మండల విద్యాధికారికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి , జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజ శేఖర్, యస్. కె. సైదులు, మండల విద్యాధికారి జుంకీ లాల్, బుక్స్ గోడౌన్ ఇంచార్జ్ రవి ప్రతాప్ మరియు విద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం ప్రభుత్వ అధీనంలోనే ఉండాలి.

- మునిగడప రామాచారి ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 29,** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రోగ్రాం టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) గా ఆవిర్భవించి నేటికీ పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాచలం టి పి టి ఎఫ్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించు కోవడంలో భాగంగా జిల్లా అధ్యక్షులు బుటారి రాజు టిపిటిఎఫ్ పథకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా టిపిటిఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి పాల్గొని మాట్లాడుతూ... కార్పొరేట్, ప్రైవేటు శక్తుల నుండి విద్యారంగాన్ని విముక్తి చేసి విద్యారంగం మొత్తం ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచి ఉమ్మడి పాఠశాల వ్యవస్థ ను అమలు చేయాలని అన్నారు. సుమారు ఎనిమిది దశాబ్దాల ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర కలిగిన ఫెడరేషన్ సమాజాభివృద్ధికి ప్రభుత్వ విద్యారంగ ప్రగతికి ఉపాధ్యాయుల సంక్షేమానికి అనేక పోరాటాలు నిర్మించి, నిర్వహించిందన్నారు. ఉపాధ్యాయులు సంఘాన్ని పెట్టుకోవద్దని ఇవ్వబడిన బ్రిటిష్ పాలకుల ఉత్తర్వులను ఆనాటి మద్రాస్ హైకోర్టులో సవాలు చేసి ఉపాధ్యాయులు సంఘాన్ని పెట్టుకోవచ్చు అనే ఉత్తర్వులను సాధించిన ఫెడరేషన్ అనేక ప్రజా ఉద్యమాలకు మద్దతు తెలిపి ప్రత్యక్షంగా పాల్గొనడం జరిగిందన్నారు.

ప్రతి ఆవాస ప్రాంతానికి ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటు, ఉపాధ్యాయ పోస్టుల మంజూరు, ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, పాఠశాలలకు వసతి సౌకర్యాలు కల్పించడం, ఒంటి పూట బదుల రద్దు తదితర విద్యారంగ సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహించి విజయాలను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు మెరుగైన వేతన స్కేళ్ళు మెడికల్ రియంబర్స్మెంట్, అప్రయత్న పదోన్నతులు, ఉద్యోగ విరమన తర్వాత పెన్షన్ సౌకర్యం, కారుణ్య నియామకాలు, పదోన్నతులు బదిలీలు నియామకాల లో పారదర్శక కౌన్సిలింగ్ విధానం తదితర అనేక సమస్యలను సాధించబడుటలో, ఉమ్మడి ఉద్యమాల రూపకల్పనలో ఫెడరేషన్ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు.

ప్రస్తుతం విద్యారంగంలోను, పాలకులలోను, అధికారులలోను అనేక మార్పులు వచ్చాయని, ఈ మార్పులు అభివృద్ధి నిరోధకంగా ఉన్నాయని పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఉపాధ్యాయులను కోరారు.

ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బాధ్యులు ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, ప్రకాష్ రావు, నాగభూషణం, లక్ష్మి, మల్లయ్య, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చర్యలు



ఇంచార్జ్ జనరల్ మేనేజర్ టి.లక్ష్మీపతి గౌడ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 29,** మణుగూరు ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ శ్రీ టి. లక్ష్మీపతి గౌడ్ సంబందిత అధికారులతో కలిసి పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ టి. లక్ష్మీపతి గౌడ్ భద్రాద్రి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు చేస్తున్న ఆయా విభాగాల అధికారులతో మాట్లాడుతూ జూన్ 2వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు భారీ యెత్తున సింగరేణియులు వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక పురజనులు అధిక సంఖ్యలో రావటం ఆనవాయితీగా కొనసాగుతుంది కాబట్టి వారికి ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలుగకుండా తగినన్ని కుర్చీలు వెయ్యడం, మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చెయ్యడం ప్రాధాన వేదికను కళాత్మకంగా సుందరికరించడం, గ్రౌండ్ మొదలు సరిపడా లైటింగ్ ఏర్పాటు చెయ్యడంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా జాగ్రత్త పడటం పాటు అధిక సంఖ్యలో విచ్చేసే మహిళల రక్షణ నిమిత్తం సరిపడ సెక్యూరిటీని ఏర్పాట్లు చేయడంతో పాటు వేడుకలు ఆసాంతం ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు . తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఇతర ప్రాంతాల నుండి వచ్చే కళాకారులు మరియు స్థానికీ సింగరేణి ఉద్యోగ కళాకారులు అందరినీ అలరించేలా చక్కని సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాట్లు చేయడమైనది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే వివిధ రకాల స్టాల్స్ పెట్టుకునే వ్యాపారస్తులు రుచి సూచికరమైన పదార్థాలు అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించేలా నిబంధనలు విధించాలని అధికారులకు సూచించడమైనది. సింగరేణియులు వారి కుటుంబ సభ్యులు ఈ వేడుకలలో అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయవలసినదిగా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ టి. లక్ష్మీపతి గౌడ్ కోరినారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ , ఏజిఎం (సివిల్) వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజినీర్ నర్సీ రెడ్డి , పిఓ కేపియూజి టి వీరభద్ర రావు, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, ఈఈ (ఎలెక్ట్రికల్) శోబన్ బాబు, ఈఈ(సివిల్) ప్రవీణ్ కుమార్, సర్వే అధికారి సర్వర్ నబీ, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ ఆర్టీసీ సిబ్బందికి విజ్ఞప్తి....!

- మాతా శిశు ఆరోగ్య కేంద్రం ముందు బస్సులు ఆపండి
- సీ కె న్యూస్ ప్రత్యేక కథనం సులిగిరి తరుణ్ జర్నలిస్ట్

**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ మండలం మరియు పట్టణ పరిధిలోని రామాపురం మరియు కొల్లాపూర్ మధ్య ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం లో రోజుకు వేలమంది వైద్యం కొరకు వస్తూ ఉంటారు కానీ అక్కడ తీరని లోటు కనబడుతుందని అక్కడి కి వెళ్లే ప్రయాణికులు మరియు దయాలసిస్ , డెలివరీకి వెళ్లే పేషెంట్లు తెలుపుతున్నారు. ఆర్టీసీ డ్రైవర్లు బస్సులు ఆపక ఎన్నో రకాలైన ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకు గానూ తక్షణమే హాస్పిటల్ ముందు స్టాఫ్ ను ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తారని, అలాగే ఆర్టీసీ డ్రైవర్లకు డిపో మేనేజర్ అక్కడ కచ్చితంగా ప్రయాణికులకు బస్సును ఆపే ప్రయత్నం చేయాలని వారికి తగిన సూచనలు ఇవ్వాలని ప్రజలు వారి బాధను వ్యక్తం చేస్తున్నారు అక్కడికి వచ్చే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆర్టీసీ సిబ్బంది తగిన చర్యలు తీసుకొని ప్రయాణికుల కొరకు అక్కడ ప్రతి బస్సును ఆపి పేషంట్లకు తగిన న్యాయం చేస్తారని వారు కోరుతున్నారు దయాలసిస్ మరియు డెలివరీకి వచ్చే సమయంలో పడే ఇబ్బందుల కన్నా బస్సు ఆపకపోవడమే చాలా నరకంగా ఉందని వారు బాధపడుతూ ఆర్టీసీ సిబ్బందికి వారి గోసలను ఎలా తెలుపు కోవాలో తెలియక ఎన్నో రకాలైన ఇబ్బందులు పడుతున్నామని అక్కడి ప్రయాణికులు తెలుపుతున్నారు ఇకనైనా రామాపురం కొల్లాపూర్ వెళ్లే మార్గంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం హాస్పిటల్ ముందు బస్సులు ఆపి ప్రయాణికులకు దయాలసిస్ పేషెంట్లకు డెలివరీ పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా చూస్తారని వారు ఆర్టీసీ డ్రైవర్ అన్నలకు ఆర్టీసీ సిబ్బందినీ కోరడం జరిగింది ఈ విధంగా చేస్తే ప్రజలకు న్యాయం చేసిన వారు అవుతారని వారు కన్నీటితో వారి బాధను కొల్లాపూర్ సీ కె న్యూస్ ప్రతినిధి సులిగిరి తరుణ్ కి వ్యక్తం చేసి తమ గోస ను ప్రభుత్వానికి అందేలా చూడండి అని తెలిపారు



## "డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ గారిని "ప్రైడ్ ఆఫ్ భారత్ 2024 అవార్డుతో సత్కారించిన ఐ ఫౌండేషన్"






**సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి:** వివరాల్లోకి వెళ్ళితే, ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గొర్రెలపాడు తండా గ్రామపంచాయితీ పరిధిలో చాంప్లా తండా కు చెందిన డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ సమాజంలో వివిధ రంగాల్లో సామాజిక సేవలు చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సాధించారు. ఈ క్రమములో కులమతాలకు అతీతంగా ప్రజలకు దగ్గరౌతూనే ప్రతి ఒక్కరి నుండి గౌరవ మర్యాదలు దక్కించుకున్నారు మరియు ప్రజల మనసులో చెరగని ముద్రను వేసుకున్నారు...

డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ యొక్క సామాజిక సేవలను గురించి పూర్తిగా తెలుసుకున్న జాతీయ స్వచ్ఛంద సంస్థ డాక్టర్ పీటర్ నాయక్ గారికి ప్రైడ్ ఆఫ్ భారత్ 2024 అవార్డుతో సత్కరించాలని గత 2021 నవంబర్ న ప్రతిపదించింది. మాజిక సేవలను ప్రతిష్టత్మాకంగా తీసుకున్న జాతీయ స్వచ్ఛంద సంస్థ ఐ ఫౌండేషన్ యాజమాన్యం అనుకున్నట్లుగానే "ప్రైడ్ ఆఫ్ భారత్ 2024 అవార్డుతో సత్కారించింది."

ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ ఉపాధ్యక్షుడు మరియు పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ హోదాలో సమాజానికి డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ చేస్తున్న విశేష కృషినిబట్టి జాతీయ స్వచ్ఛంద సంస్థ అయిన "ఐ ఫౌండేషన్" యాజమాన్యం "ప్రైడ్ ఆఫ్ భారత్ 2024 అవార్డుతో" సత్కారస్తూ గొప్పగా అభినందించింది.

ఈ నేపథ్యంలో డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ సమాజాన్ని ఉద్దేశించి సామాజిక స్పృహతో సమాజం మేలు కోరి మంచి పనులు చేసే వాళ్ళు మంచి చేస్తూ, కొందరికైనా మనం అండగా నిలువగలిగితే చాలు తర్వాత మన కృషికి తగిన గౌరవ మర్యాదలు మరియు అవార్డులు రివార్డులు వాటి అంతటా అవే మనల్ని వెతుక్కుంటూ వస్తాయని మరియు పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ సేవల గురించి తెలుసుకొని మమ్ములను ప్రోత్సహించిన ఐ ఫౌండేషన్ యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలుపున్నట్లు డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ మీడియాకు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రానికి చెందినవారుగా వారి సామాజిక సేవల ద్వారా అనేకులను ఆలోచింపచేసిన వ్యక్తి డాక్టర్ పీటర్ నాయక్ సమాజానికి ఆయన చేసిన మరియు చేస్తున్న విశేషమైన సేవలు ఈ ప్రతిష్టాత్మకమైన ప్రైడ్ ఆఫ్ భారత్ 2024 అవార్డుతో గుర్తించి సత్కరించడానికి కారకులయ్యారు అని చెప్పడానికి సంతోషిస్తున్నామని ఐ ఫౌండేషన్ యాజమాన్యం వారు పేర్కొన్నారు.

మరియు డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ కి "ఐ ఫౌండేషన్" ద్వారా విశిష్ట ప్రశంస పత్రం కూడ అందించారు. డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ సాంఘిక సంక్షేమ రంగంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా, మంచి సామాజికవేతగా డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ తన జీవితాన్ని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారు. అందుకు వారి త్యాగపూరితమైన సమర్పణ జీవితానికి

"ఐ ఫౌండేషన్" ద్వారా వారి సేవల్ని గుర్తించి ప్రశంశించడం జరిగింది. ఈ క్రమంలో గౌరవ డాక్టర్ పీటర్ నాయక్ గారిని గుర్తించడం మరియు వారి సేవల్ని బట్టి వారిని ప్రోత్సహించడం మరియు తెలంగాణ బిడ్డగా సేవల్లో వారు చేస్తున్న కృషినిబట్టి చాలా గర్వకారణంగా భావిస్తున్నాము. మాకు ఈ అవకాశం ఇచ్చినందుకు సంతోషిస్తున్నాను.

అతని తిరుగులేని అంకితభావం అనేకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. సామాజిక సేవలపట్ల నిబద్ధత వారికి ప్రశంసలు మరియు గౌరవాన్ని సంపాదించిపెట్టింది. సామాజిక కార్యరంగంలో డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ యొక్క అవిశ్రాంత కృషి నిస్సందేహంగా అనేకులకు ఆదర్శంగా నిలిచారు మరియు వారి యొక్క గణనీయమైన కృషినిబట్టి మనసుపూర్తిగా అభినందిస్తున్నట్లు అభినందిస్తున్నామని "ఐ ఫౌండేషన్ పెరుకుంది." అవార్డుతో" సత్కారస్తూ గొప్పగా అభినందించింది.

## ఆలేటి ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనో ధైర్యాన్ని నింపిన బీజన భాస్కర్....



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) మే 29,** ఆలేరు మున్సిపల్ పరిధి 5వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో ఆలేటి ఎల్లయ్య మృతిచెందగా వారి కుటుంబాన్ని బిజన భాస్కర్ పరామర్శించి వారికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని పంచి, వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందజేస్తామని బీజన భాస్కర్ తెలిపారు. వారి వెంట నాలుగో వార్డ్ కౌన్సిలర్ గుత్త శమంత రెడ్డి, జట్ట సిద్దులు, రచ్చ హనుమంతు, అంగిడి ఆంజనేయులు, కందగట్ల నరేందర్, గుజ్జ నగేష్, మెరుగు శ్రీధర్, కొండ కిషోర్, ఆలేటి పాండు, ఆలేటి మైసయ్య, ఆలేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## డివిజనల్ ఏ డి ఏ ఆకస్మికంగా విత్తనాల షాపులలో తనిఖీలు

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మే 29,** ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండలం లోని బయ్యారం, కొత్త పేట గ్రామంలోని విత్తనాల షాపులను డివిజనల్ ఏ డి ఏ లక్ష్మి నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాప్ లో ధరల పట్టిక, స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు లను పరిశీలించారు. అనంతరం పలు షాపులలో విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయకపోవడం తో షాప్ యజమానుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు



## అనారోగ్యంతో మంచానబడ్డ కుటుంబ పెద్దకు ఆర్థిక సహాయం అంచనా తాజా మాజీ సర్పంచ్

స్పందించిన ప్రజా ప్రతినిధి



**చేగుంట మే 29 ( సి కే న్యూస్ )**చేయుతందించిన చందాయిపేట తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ పెద్దశివనూర్, చందాయిపేట, చెగుంట, మే, 29. మన కర్తవ్యం ప్రతినిధి.

దేవుడున్నాడో లేడో తెల్వదు. కానీ కన్పించే దైవం మరీ తలుపు తట్టి నేనున్నా అని ఓ అభాగ్య కుటుంబానికి బాసటగా నిలిచిన సంఘటనలు కోకొల్లలు...అందులో ఈ ఒక్కటి... మీ ముందుంచుతున్నాను. మెదక్ జిల్లా చెగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామానికి చెందిన తలారి వెంకటేష్ ఇటీవల పేరాల్సిస్ సోకి మంచాన పడి లేవలేకుండా ఉన్నాడు.ఈ విషయం తెల్సుకున్న చందాయిపేట్ తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ తన ఉదారత చాటారు. తలారి వెంకటేష్ కుటుంబానికి అండగా నిలిచి తినడానికి బియ్యం, కిరాణా సామాను, ఆర్థిక సహాయం అందజేసి మానవీయ కోణంలో ఉదారత చాటారు. గత ఐదు ఆరు ఏళ్ల నుంచి చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ సర్పంచ్ బుడ్డా స్వర్ణలత భాగ్యరాజ్ తన ఉదారతం చాటుతూ నిరుపేద అమ్మాయిల వివాహానికి పుస్తె మట్టెలు, పెళ్లి చీర బట్టలు, బియ్యము అందజేయడం జరుగుతుంది. అంతేకాకుండా నిరుపేద ఇళ్లలో ఎవరైనా మరణిస్తే దశదినకర్మకు ఆర్థిక సాయంతో పాటు తినడానికి బియ్యం అందజేసి వారి యొక్క మంచితనాన్ని చాతుతున్నారు. ఇంత చేస్తున్న బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ కుటుంబాన్ని పరిసర గ్రామాల ప్రజలు నిండు మనస్సు తో సర్పంచ్ దంపతులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని ప్రజలు దీవిస్తున్నారు. వారికి ప్రజల దీవెనే శ్రీరామరక్షగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నం ఆంజనేయులు, ఆకుల కుమార్, తలారి అశోక్, బోల్లెబోయిన మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ లో కాంగ్రెస్ జండా ఎగరడం ఖాయం చేగుంట కాంగ్రెస్

- మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు



**చేగుంట మే 29 ( సి.కె న్యూస్ )**మెదక్ జిల్లా చేగుంట మండల లో నేడు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తన సగృహం లో మాట్లాడుతూ ఈసారి మెదక్ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఈసారి గెలుపు ఖాయం అని అన్నారు మరియు మండలం లో ఈ సారి మన ముదిరాజ్ బిడ్డా కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని నిలబెట్టినందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈ సారి 50 వేల మెజార్టీ తో గెలుస్తారు అని అన్నారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు జనరల్ సెక్రెటరీ మోసంబిల్ కొండి శ్రీనివాస్ మహేష్, ఫిషర్ అధ్యక్షుడు వెంకటేష్ సెవా లాల్ అధ్యక్షులు ఆగం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఫకీర్ నాయక్ సోషల్ మీడియా కన్వీనర్ మోహన్ నాయక్ యూత్ అధ్యక్షుడు రాజు మరియు వివిధ హొదాలో ఉన్న నాయకులు తదితరులు సినియర్ నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వం చనిపోయిన ఫోటోగ్రాఫర్స్ కుటుంబాలకు 25 లక్షలు ఆర్థిక సహాయం చేయాలి

- తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం లైఫ్ మెంబర్ కట్ట శ్రీనివాస్ ముదిరాజ్



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** మక్తల్ మండల పరిధిలోని కాచువారు గ్రామంలో గత రెండు రోజుల కింద ముగ్గురు ఫోటో వీడియో గ్రాఫర్ లు (కెమెరామెన్లు) ఒక శుభకార్య షూటింగ్ చేయడానికి వెళ్లి వస్తుండగా వారు యాక్సిడెంట్ కు గురి అయ్యి అక్కడికక్కడే ప్రాణాలు విడిచిపెట్టడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే ఎవరైతే ఉన్నారో వారు తక్షణమే స్పందించి వారి కుటుంబానికి ఒక్కొక్కరికి 25 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘ లైఫ్ మెంబర్ కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ బుధవారం మీడియా సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది

## బి ఆర్ ఎస్ పార్టీ మాజీమండల అధ్యక్షునికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఈ రోజు పెళ్ళి రోజు జరుపుకుంటున్న బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరియు కురెళ్ళ గ్రామ సర్పంచ్ భాషబోయిన అనితా %ఉ% ఉప్పలయా గార్లకి పెళ్ళి రోజు శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్వి మండల ఉపాధ్యక్షుడు ఏనితుల వంశీ కృష్ణా బీఆర్ఎస్వి మండల కార్యదర్శి కురెళ్ల మనికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు

## మన మతాన్ని పూజిద్దాం.! పర మతాన్ని గౌరవిద్దాం.! మంత్రి సీతక్క.!

- "ఏసుప్రభు దీవెనలు ఆశీస్సులు రాష్ట్ర ప్రజల మీద ఉండాలి.!"
- నూతనంగా నిర్మించిన చర్చి ప్రారంభోత్సవం కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క"
- "కులమతాలు మనిషి మనుగడకు అడ్డు కాకూడదు"
- "ఏ గ్రంథమైన ఒకటే మనిషిని మనిషిగా బ్రతకమని" సాటి మనిషికి ఉపయోగకరంగా మారమనే చెప్తాయి."



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ములుగు మండలం లోని దేవాగిరి పట్నం గ్రామములో నూతన చర్చి ప్రారంభోత్సవం కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ యేసుప్రభు యొక్క ఆశీస్సులు దీవెనలు రాష్ట్ర ప్రజలకు ఉండాలని కొంత మంది కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేస్తున్నారు ఎవ్వరి విశ్వాసాలు నమ్మకాలు వారివి అని ప్రతి ఒక్కరూ సోదరభావం తో ఉండాలి అని మంత్రి సీతక్క అన్నారు ఎన్నికల కోడ్ కారణంగా కొన్ని అభివృద్ధి పనులు చేయలేక పోయామని చర్చి నిర్మాణం కోసం త్వరలోనే నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క అన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ..

## కాచనపల్లి అమరులకు విప్లవ జోహార్లు

**30 ఏళ్లు దాటినా ఎర్రజెండాలో కదులుతూనే ఉన్నారు. సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు సీతారామయ్య.**




**సి కె న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మే 29,** కాచనపల్లిలో కాల్చి చంపబడిన అమరుల 33వ వర్ధంతి సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రంలో కాచనపల్లి అమరుల స్తూపం వద్ద పార్టీ నాయకత్వంలో నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ భూక్య. హర్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీతారామయ్య ప్రసంగించారు

కాచనపల్లిలో ప్రజా ఉద్యమ నాయకులు కామ్రేడ్స్ నంబూరి సీతారామారావు, నోముల పరుష రాములు,చింతా లక్ష్మి సూసేనలతో పాటు ప్రతిఘటన పోరాట నాయకుడు కామ్రేడ్ కోటన్నను 1991 మే 29న కసాయి రాజ్యం కాల్చి చంపి బూటకపు ఎన్కౌంటర్ కథనం అల్లిందని నాడు ఆదివాసి పీడిత ప్రజల కోసం ఉద్యమాల బాటలో పయనిస్తున్న నాయకులను చంపటం ద్వారా ఉద్యమాన్ని అణిచివేయగలమని పాలకులు కలగన్నారని వారు కనుమూసి 33 ఏళ్లయిన పోరాట బాటలో ఎగురుతున్న ఎర్రజెండాల్లో నిత్యం తోడుగా ఉన్నారని సిపిఐ(ఎంఎల్)ఖమ్మం వరంగల్ జిల్లాల ఏరియా నాయకులు జె.సీతారామయ్య అన్నారు.దోపిడి,ఆకలి ఉన్నంతకాలం ప్రజా పోరాటాలకు చావులేదని ఆయన ఆశ భావాన్ని వ్యక్తం చేశారు.దోపిడి వ్యవస్థ నిర్మూల కోసం ప్రజారాజ్య స్థాపన కోసం గత 40 ఏళ్లుగా జరుగుతున్న ప్రతిఘటన పోరాటంలో అనేకమంది నాయకులు తమ నిండు జీవితాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. పొట్ల రామ నరసయ్య,నీలం రామచంద్రయ్య,జంపాల ప్రసాదు,శ్రీహరి మొదలు ఎల్లన్న,బాటన్న,దొరన్న,మురళి నిన్నటి లింగన్న, పాషన్న ముస్కీ అమరవీరుల వరకు అనేకమంది వీరులు మరణించి ఎర్రజెండాను మరింత ఎరుపు ఎక్కించి పోరాటాలకు పదును పెట్టారని ఆయన తెలిపారు. ప్రజారాజ్యం కోసం దోపిడి వ్యవస్థ నిర్మూలన కోసం అమరుడు కలలుగన్న నూతన ప్రజాస్వామిక విప్లవం సాధన కోసం మరిన్ని పోరాటాలను నిర్మించాలని అది మాత్రమే అమరులకు మన అర్పించి నిజమైన నివాళి అవుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పి. వై. యల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల. భానుచందర్, మండల నాయకులు భూక్య. నర్సింగ్, బొడ. మంచా, ధారవత్. భీక్య, తోటకూరి. సతీష్, గుగుతోతు. నాగేశ్వరరావు, మాలోత్. వసంతరావు, చందర్, వెంకన్న, జాను, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.ఖ

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా!!!




**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) మే 29,**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకే ఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎమ్మార్వో గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది

ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు సరిపడా విత్తనాలను సబ్సిడీపై ప్రభుత్వమే అందించాలని ఎరువులను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు ఫర్టిలైజర్ షాపులలో నకిలీలలు బెడద అరికట్టి రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా జూన్లోపే రైతు రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను అందించాలని డిమాండ్ చేశారు పంటలకు సమగ్ర భీమాను వర్తింపజేయాలని కోరారు రైతుబంధును విడుదల చేసి రైతులకు ఇవ్వాలని కోరారు వ్యవసాయ పరికరాలను 75/ సబ్సిడీపై అందించాలని పంటల ప్రణాళికను తయారుచేసి ముందుగానే మద్దతు ధరను బోనస్ ప్రకటించాలని కనీస మద్దతు ధర రైతు రుణ విముక్తి చట్టాలను పార్లమెంట్లో ఆమోదించాలని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు సన్నాలకే బోనస్ కాకుండా దొడ్డు రకానికి కూడా బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు

ఈ ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల సోమయ్య, కళ్లెపు అడివయ్య, ఇక్కిరి సహదేవ్, అన్ రెడ్డి బాల్ రెడ్డి దొంతిరి అంజిరెడ్డి, చిరబోయిన బాలయ్య, మారుజోడు సిద్దేశ్వర్, పంజాల మురళి, మాలోతు మోతిలాల్, ఇక్కిరి సిద్ధులు, ఎర్రంబెల్లి ఐలయ్య, ఎలగందుల సిద్ధులు, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## గంజాయి, గుట్కా పై కఠినంగా చర్యలు తీసుకోవాలి

- కేసుల దర్యాప్తులో టెక్నికల్ ఆధారాలు సేకరించాలి
- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి ( రామయ్య) మే 29** గంజాయి గుట్కాపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కేసులు దర్యాప్తులో టెక్నికల్ ఆధారాలు సేకరించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం నందు అదనపు ఎస్పి నాగేశ్వర రావుతో కలిసి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ పోలీసు అధికారు లతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా పెండింగ్ కేసులు వేగంగా దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ త్వరగా కోర్టులకు పంపించాలి, ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా చేయాలి, కేసు ఆధారాలుగా టెక్నికల్ ఆధారాలను రికార్డ్ చేసుకోవాలని, దొంగతనం కేసులు త్వరగా చేదించాలి అని ఎస్పి అధికారులకు సూచించారు. గంజాయి కేసుల నమోదు, సైబర్ నేరాల నమోదు రికవరీ లలో ప్రణాళిక ప్రకారం పని చేయాలని తెలిపినారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్య పరచాలి అన్నారు. గంజాయి, గుట్కా పై క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించి జిల్లాలోకి అమకాలు సరఫరా లేకుండా నిరోధించాలని ఆదేశించారు. పోలీసు సిబ్బంది అందరూ తమ విధులను సమర్ధంగా నిర్వహించేలా ఎప్పటి కప్పుడు వారిని ప్రోత్సహించాలి అందుబాటులో ఉన్న సిబ్బందిని పటిష్టంగా వినియోగించాలని కోరారు. రోడ్డు భద్రత విషయంలో నిత్యం తనిఖీలు చేస్తూ ఎన్ఫోర్స్మెంట్ కటినంగా నిర్వహించాలని. రోడ్డు నియమ నిభందనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని వాటిని నివారించడం కోసం అనుక్షణం కృషి చేయాలని అన్నారు.

ఈ సమావేశం నందు కోదాడ సబ్ డివిజన్ డి.ఎస్.పి లు రవి, శ్రీధర్ రెడ్డి, డిసిఆర్బి డి.ఎస్.పి మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డి.ఎస్.పి శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, పాండరి, సిఐ లు, డిసిఆర్బీ ఐ టి కోర్ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.



## కంటేనర్ లో అక్రమంగా పశువులను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

- ఎస్సై నిర్లక్ష్యం వల్లనే 16 పశువులు మృత్యువాత
- మఠంపల్లి పోలీసులపై విచారణకు ఆదేశించిన ఎస్పి రాహుల్ హెగ్డే....?





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మే 29**

అక్రమంగా కంటైనర్ లో 25 ఎద్దులను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన మఠంపల్లి పోలీసులు వివరాలకు వెళితే సూర్యాపేట జిల్లా నుండి పశువుల సంతలో జనగామ కు చెందిన ఓ వ్యక్తి మధ్య వర్తిగా ఉండి పశువులను కొనుగోలు చేసి పంపడం జరిగింది వాటిని ఇక్కడ నుండి సత్యసాయి జిల్లా కదిరి,తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు %సా 0౹కాచీ% 8550 కంటైనర్ వాహనంలో 26 ఎద్దులను తరలిస్తుండగా మట్టపల్లి చెక్ పోస్ట్ వద్ద పోలీస్ వారు పట్టుకొని పంచనామా నిర్వహించారు ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో నిలుపుదల చేశారు.ఓపెన్ చేసి చూడగా అందులో 2 ఎద్దులకు కాళ్ళు విరిగి ఉన్నాయని వాటిని మట్టపల్లి గోశాలలో ఉంచగా 16 ఎద్దులు అప్పటికే ఛనిపోయాయని పోలీసుల విచారణలో తేలిందని మిగిలిన బ్రతికి ఉన్న 9 ఎద్దులను మంగళవారం రాత్రి సుమారుగా 7 గంటల వరకు మఠంపల్లి పోలీస్ స్టేషన్ నందు కంటైనర్ ఉంచడం జరిగింది.7.30 గం ల సమయంలో నల్గొండ గో శాలకు తరలించాలని వెంటనే పంపించేశారు.అందులో 9 ఎద్దులు బ్రతికి ఉన్నాయని వాటిని అక్కడ గోశాల లో ఉంచడం జరిగింది. అక్కడ నుండి డ్రైవర్లు మరల అర్ధరాత్రి మట్టంపల్లి కి చనిపోయినవి అనుకున్న 16 ఎద్దులు తీసుకు రాగ రాత్రి మొత్తం అవి అందులోనే ఉండడంతో ఉదయం పోలీస్ స్టేషన్ దగ్గర దుర్వాసన వస్తుందని సమాచారంతో అక్కడ ఉన్న స్థానికులు కంటేనర్ ఎక్కి చూడగా 3 ఎద్దులు బ్రతికి ఉన్నాయని సమాచారం తెలిపిన అవేమీ పట్టనట్టు ఎస్సై అక్కడ నుండి చనిపోయిన పశువులను ప్రభుత్వ పశు వైద్యులచే పంచనామా కొరకు మట్టపల్లి కృష్ణానది ఒడ్డుకు తీసుకెళ్లాలని చెప్పి సూర్యాపేట ఎస్పీ కార్యాలయంకు వెళ్లారని సమాచారం కృష్ణానది వద్దకు తీసుకువెళ్లిన పోలీసు వారు కంటైనర్ లో ఉన్న చనిపోయిన వాటిని గ్రామపంచాయతీ సిబ్బందితో ట్రాక్టర్ కు ఎద్దులను కట్టుకొని ఒక్కొక్కటి ఈ డ్చుకుంటూ కృష్ణానది వద్ద పంచనామా నిర్వహించారు.అందులో 3 కొనపిరితో ఉన్న నీరులేక ఊపిరి అడక అందులో సజీవంగా ఉన్న 3 వాటిలో 2 చనిపోవడం.జరిగింది చెక్ పోస్ట్ వద్ద విచారణ చేసిన పోలీస్ లు 16 ఎద్దులు అప్పటికే చనిపోయాయన్న వారు వాటిని అక్కడ వదిలేయక మఠంపల్లి వరకు ఎందుకు తీసుకొని వచ్చినట్లు మరలా ఇక్కడ నుండి నల్లగొండకు ఎందుకు పంపించినట్లు చనిపోయిన వాటిని అటు ఇటు తిప్పడం దేనికోసం అని ఆ నిందితుల వల్ల తప్పు జరిగింది గోరంత ఐతే పోలీసుల వల్ల జరిగింది కొండత అని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. చివరకు లోతుగా విచారణ జరిపితేనే నిజాలు తెలుస్తాయి చివరకు వారి మీదకు రాకుండా ఆ ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# 'పిన్నెల్లి పైశాచికం' పేరిట పుస్తకం విడుదల చేసిన టీడీపీ

### ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని పిన్నెల్లి పైశాచికత్వానికి పాల్పడ్డారని ఆగ్రహం

### మాచర్లలో పేట్రేగిన వారికి త్వరలోనే బుద్ధి చెబుతామని హెచ్చరిక

### మాచర్ల ప్రజల చేతిలోనే పిన్నెల్లికి బడితపూజ తప్పదని వ్యాఖ్య

### పిన్నెల్లిని మాచర్ల నుండి బహిష్కరించాలని డిమాండ్

### జగన్ రెడ్డి అండ చూసుకునే పిన్నెల్లి దుర్మార్గాలు పెచ్చుమీరాయన్న టీడీపీ నేతలు



ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దారుణాలకు పాల్పడ్డారని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్ల ఎమ్మెల్యే అరాచకాలు, దోపిడీ విధానాలంటూ 'పిన్నెల్లి పైశాచికం' అనే పేరుతో టీడీపీ బుధవారం ఓ పుస్తకాన్ని విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో దేవినేని ఉమామహేశ్వర రావు, బుద్ధా వెంకన్న, అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం అండ చూసుకొని పిన్నెల్లి పైశాచికత్వం తారస్థాయికి చేరిందని ఆరోపించారు.

**దేవాలయాల్లో విగ్రహాలు దొంగతనం చేసిన దొంగ : బుద్ధా వెంకన్న**

మాచర్లలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దేవాలయాల్లో విగ్రహాలు దొంగతనం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇచ్చారని బుద్ధా వెంకన్న ఆరోపించారు. ఆనాడు గెలిచినప్పటి నుంచి పిన్నెల్లి, అతని సోదరుడి అరాచకాలకు అడ్డే లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గంలో పిన్నెల్లి పైశాచికత్వానికి అంతులేకుండా పోయిందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అతను రూ.2 వేల కోట్ల దోపిడి చేశాడని ఆరోపించారు. పిన్నెల్లి పాలనలో 8 హత్యలు, 79 దాడులు జరిగాయన్నారు. బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీలపై దాదాపు 51 దాడులు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల రోజున తాము మాచర్లకు వెళితే తమ తరపున వచ్చిన లాయర్ కిశోర్‌పై దాడి చేసి తల పగులగొట్టారని తెలిపారు. పిన్నెల్లి జీవితమంతా నేర చరిత్రే అన్నారు. హత్యలు, దోపిడీలు, దేవాలయాల్లోని విగ్రహాలను దొంగిలించడం చేసేవారని విమర్శించారు. పిన్నెల్లిని జగన్ అతిగా ప్రేమిస్తారని... ఎందుకంటే ఇద్దరిదీ నేర మనస్తత్వమే అన్నారు. 2004 నుంచి 2012 వరకు పిన్నెల్లికి ఎదురులేకుండా పోయిందన్నారు. పిన్నెల్లి సంపాదించుకోవడానికి వారికి వారే ఒక సపరేటు చట్టాన్ని రూపొందించుకున్నారని మండిపడ్డారు. విగ్రహాలు దోచుకోలేదని పిన్నెల్లి మాచర్ల సెంటర్‌లో భార్య, పిల్లలతో వచ్చి ప్రమాణం చేయగలడా? అని సవాల్ చేశారు.

పేరుప్రఖ్యాతులుగాంచిన మాచర్ల నియోజకవర్గంలో... దొంగతనాలు చేసే పిన్నెల్లిని వైసీపీ నిలబెట్టిందని మండిపడ్డారు. పిన్నెల్లి సోదరుడు కూడా దొంగే అన్నారు. ఇద్దరు కలిసి మాచర్ల నియోజకవర్గంలో మారణ హోమం సృష్టించారన్నారు. 1996 నుంచి ఉమ్మడి ఏపీలో ఫ్యాక్షనిజం లేకుండా చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. అంతకుముందు ఎన్నికల తర్వాత అనేకచోట్ల రీపోలింగ్ జరిగేదని... కానీ ఇప్పుడు ఎక్కడా జరగడం లేదని... ఎన్నికలు అంత ప్రశాంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. కానీ మాచర్లలో ఇప్పటికీ రీపోలింగ్ జరుగుతుందన్నారు.

ఈవీఎంలలో టీడీపీకి 18 ఓట్లు పోలైతే... వైసీపీకి 7 మాత్రమే వస్తున్నాయని.. దీనిని బట్టే పిన్నెల్లిపై ప్రజలకు ఉన్న వ్యతిరేకత తెలుస్తోందన్నారు. 4 ఓట్లల్లో 1 ఓటు పిన్నెల్లికి, 3 ఓట్లు బ్రహ్మారెడ్డికి పడ్డాయని జోస్యం చెప్పారు. అందుకే పిన్నెల్లి అరాచకానికి తెరలేపారని మండిపడ్డారు. ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాల నుంచి మాచర్ల మీదుగా ఇతర రాష్ట్రాలకు వెళ్లే గ్రానైట్‌పై ట్యాక్స్ వేసి దాదాపు రూ.1200 కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు. కొందరికి అన్నం, కూర అంటే ఇష్టమైతే, పిన్నెల్లికి గ్రానైట్ రాళ్లంటే ఇష్టమని ఎద్దేవా చేశారు. 2022 డిసెంబర్ 16న మాచర్లలో టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం తెలపెట్టగా టీడీపీ నాయకులు, కార్యకర్తలపై పిన్నెల్లి అనుచరులు విరుచుకుపడి, బీభత్సం సృష్టించారని ఆరోపించారు. మాచర్లను రణరంగంగా మార్చేశారన్నారు. బ్రహ్మారెడ్డి ఇల్లు, పార్టీ కార్యాలయం, టీడీపీ నాయకుల ఇళ్లకు నిప్పు పెట్టారని మండిపడ్డారు. ఇంత జరిగినా అప్పటి ఎస్పీ రవిశంకర్ రెడ్డి దాన్ని టీడీపీ నాయకుల తప్పుగానే చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రజల్లో చైతన్యం వచ్చిందని... ఏ గ్రానైట్ ఆధారంగా వారు భారీగా సంపాదించారో... అదే గ్రానైట్ రాళ్లతో ప్రజలు కొట్టి చంపేస్తారని వారికి భయం పట్టుకుందన్నారు. పిన్నెల్లి, అతని సోదరుడు ఊరు వదిలి పారిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే భయపడి కోర్టును ఆశ్రయించి కొన్నాళ్లు బెయిల్ తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు.

**మాచర్ల అల్లర్లకు కారణమైన వారికి త్వరలో బుద్ధి చెప్తాం: హైకోర్టు అడ్వకేట్ కిషోర్**

స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మార్చి 11న మాచర్లలో జరిగిన హింసలో తాను గాయపడ్డానని... ఇక్కడ లా అండ్ ఆర్డర్ అదుపులో ఉండదని హైకోర్టు అడ్వొకేట్ కిషోర్ అన్నారు. ఇక్కడ కొందరు పోలీసులు యూనిఫామ్ కూడా వేసుకోరని ఆరోపించారు. కొంతమంది పోలీసులు పిన్నెల్లి పాలేరుల్లా పని చేస్తున్నారని విమర్శించారు. ఆ రోజు తమ మీద జరిగిన దాడిలో పోలీసులు సక్రమంగా వ్యవహరించలేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు చెప్పారు. వేసవి తర్వాత విచారణ జరుగుతుందన్నారు. ఈవీఎం ధ్వంసం కేసులో పిన్నెల్లి బెయిల్ తెచ్చుకున్నాడన్నారు. అతనిపై 307, హత్యాయత్నం కేసులు ఉన్నాయని వాటిలోనూ బెయిల్ తెచ్చుకున్నాడన్నారు.

**పిన్నెల్లికి ప్రజల చేతిలో బడితపూజ తప్పదు: పిల్లి మాణిక్యరావు**

పిన్నెల్లి పైశాచికత్వంతో విర్రవీగాడని... అందుకే అతని నేరానికి సంబంధించిన అన్ని వివరాలతో పుస్తకాన్ని విడుదల చేశామని పిల్లి మాణిక్యరావు తెలిపారు. ఈ ఐదేళ్లలో పిన్నెల్లి విపరీతమైన అరాచకాలు సృష్టించాడన్నారు. వందల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నాడని ఆరోపించారు. పిన్నెల్లి రోడ్డు మీదికి వస్తే బందిపోటు దొంగలను కొట్టినట్లుగా కొడతారని హెచ్చరించారు.

**జగన్ రెడ్డిని చూసుకొనే పిన్నెల్లి ఆగడాలు: దేవినేని ఉమామహేశ్వరరావు**

జగన్‌ను చూసుకొనే పిన్నెల్లి ఆగడాలు హద్దు మీరాయని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. టీడీపీ పాలనలో పల్నాడు ప్రశాంతంగా ఉండేదని... వైసీపీ వచ్చాక వల్లకాడుగా మార్చిందని ధ్వజమెత్తారు. పిన్నెల్లి రూ.2 లక్షల ఆదాయం నుండి రూ.2 వేల కోట్ల స్థాయికి ఎదిగాడని ఆరోపించారు. పిన్నెల్లి ఎలా ఎదిగాడో జగన్ నేర సామ్రాజ్యానికి సంబంధించిన ఓ కేస్ స్టడీ అని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షం లేకుండా చేసేందుకు పిన్నెల్లి నామినేషన్లు వేయకుండా చేశాడన్నారు.

మాచర్లలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన జగన్... పిన్నెల్లి గురించి చాలా గొప్పగా చెప్పాడని మండిపడ్డారు. తన స్నేహితుడు సౌమ్యుడని, మంచివాడని, గెలిపిస్తే మరింత ఉన్నతస్థాయికి తీసుకువెళతానని జగన్ చెప్పాడని గుర్తు చేశారు. అందుకే పిన్నెల్లి ఈవీఎంలను ధ్వంసం చేసేందుకు సాహసించాడన్నారు. ఈవీఎంలను బద్దలు కొట్టినవాడిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు... పిన్నెల్లి వీడియో ఎలా బయటకు వచ్చింది? అని సిగ్గువిడిచి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. పిన్నెల్లి అరాచకాల్లో 79 కేసుల్లో 51 కేసులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై చేసిన దాడులవే అన్నారు. చేరెడ్డి మంజుల అనే టీడీపీ పోలింగ్ ఏజెంట్‌పై పిన్నెల్లి అనుచరులు గొడ్డలితో దాడి చేసినా... ఆమె ఎక్కడా తగ్గలేదని ప్రశంసించారు. మంజుల పల్నాటి పౌరుషాన్ని చూపిందన్నారు. రానున్న రోజుల్లో పిన్నెల్లి తగిన మూల్యం చెల్లించుకుంటాడని హెచ్చరించారు. పిన్నెల్లిపై ఉన్న కేసులన్నింటినీ కోర్టులో నిరూపించి తగిన శిక్షపడేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఢిల్లీలో నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా: అధికారులకు మంత్రి ఆదేశాలు

**దేశ రాజధానిలో నీటి సమస్యను అధిగమించేందుకు ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం**

**కార్లను కడగడం, ట్యాంకర్ల ఓవర్ ఫ్లో, వాణిజ్యపరమైన అవసరానికి వినియోగిస్తే కఠిన చర్యలు**

**ఇందుకోసం 200 బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలని మంత్రి అతిశీ ఆదేశాలు**



నీటి సమస్యను అధిగమించేందుకు ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎండ తీవ్రత, పలుచోట్ల తాగునీటి కొరత వంటి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కీలక చర్యలకు ఉపక్రమించింది. నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా విధించనున్నట్లు మంత్రి అతిశీ పేర్కొన్నారు. నీటి పైపులతో కార్లను కడగడం, వాటర్ ట్యాంకర్లు ఓవర్ ఫ్లో కావడం, వాడుక నీటిని నిర్మాణ, వాణిజ్యపరమైన అవసరాల కోసం వినియోగించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఇందుకోసం ఢిల్లీలో 200 బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. రేపు ఉదయం ఎనిమిది గంటల నుంచే ఈ బృందాలు రంగంలోకి దిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ మేరకు ఆమె జల్ బోర్డు సీఈవోకు లేఖ రాశారు. హర్యానా నుంచి ఢిల్లీకి నీరు రావాల్సి ఉందని... ఈ నీటి కోసం అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని అతిశీ నిన్న తెలిపారు.

## రెయిలింగ్ పైనుంచి దూకేందుకు భారీ మొసలి ప్రయత్నం..

**యూపీలోని బులంద్ షహర్ పట్టణంలో కాసేపు కలకలం సృష్టించిన మొసలి**

**గంగానది కాలువలోంచి బయటకు దూసుకురావడంతో భయపడ్డ స్థానికులు**

**చివరకు దాన్ని బంధించి మరో కాలువలో విడిచిపెట్టిన అటవీ సిబ్బంది**

ఉత్తరప్రదేశ్ లోని బులంద్ షహర్ పట్టణంలో ఓ 10 అడుగుల భారీ మొసలి కాసేపు కలకలం సృష్టించింది. నరోరా ఘాట్ వద్ద గంగానది కాలువలోంచి ఒక్కసారిగా బయటకు దూసుకొచ్చిన మొసలి అక్కడున్న ఇనుప రెయిలింగ్ పైనుంచి దూకేందుకు ప్రయత్నించింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఆహారం కోసం కాలువలోంచి భారీ మొసలి బయటకు రావడాన్ని గమనించిన స్థానికులు భయపడిపోయారు. వెంటనే పోలీసులతోపాటు అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. వారు మొసలిని పట్టుకొనేందుకు ప్రయత్నించగా అది తప్పించుకోవాలని చూసింది. ఇనుప రెయిలింగ్ పైనుంచి దూకేందుకు ప్రయత్నించింది. అయితే పైదాకా ఎక్కినా రెయిలింగ్ ను దాటడం సాధ్యంకాక మళ్లీ కింద పడింది. ఈ క్రమంలో అది కాస్త గాయపడ్డట్లు తెలిసింది.

దీంతో అటవీ అధికారులు ఆ మొసలిని బంధించేందుకు ముందుగా దాని కళ్లపై ఓ బట్ట కప్పారు. ఆ తర్వాత దాని మూతి, తలకు తాడు బిగించి కొందరు సిబ్బంది పట్టుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు దాని తోకను గట్టిగా పట్టుకోగా ఇంకో వ్యక్తి మొసలి వెనక కాళ్లకు తాడు కట్టాడు. చివరకు కొన్ని గంటల కసరత్తు అనంతరం మొసలిని అక్కడి నుంచి తరలించి పీఎల్ జీసీ అనే మరో కాలువలోకి విడిచిపెట్టారు. నీటిలోంచి బయటకు వచ్చిన దాన్ని ఆడ మొసలిగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మోహిత్ చౌదరి తెలిపారు.

## కంగన రనౌత్ కు వేదికపై ఝలక్ ఇచ్చిన ప్రధాని మోదీ!



బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకొన్న కంగన రనౌత్ ప్రస్తుతం రాజకీయ అరంగేట్రం చేశారు. ఆమె లోక్‌సభ ఎన్నికల్లో తన సొంత రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్‌లోని మండి పార్లమెంట్ స్థానం నుంచి బరిలోకి నిలిచారు. దీంతో ప్రస్తుతం ఆమె ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈ క్రమంలో కంగనకు ప్రధాని నరేంద్ర మోదీ చిన్న ఝలక్ ఇచ్చారు. బీజేపీ ప్రచారంలో భాగంగా మండి నియోజకవర్గంలో తాజాగా ప్రధాని మోదీ పర్యటించారు. మండిలో ఏర్పాటు చేసిన సభలో కంగన రనౌత్ తరపున ప్రసంగించారు. అంతకుముందు ప్రధానిని ఆహ్వానిస్తూ.. ఒక గులాబీ పువ్వును ఇచ్చేందుకు ఆమె ప్రయత్నించారు. తన అనుచరులు తీసుకొచ్చిన గులాబీని కంగన అందించడానికి ప్రయత్నించగా.. సున్నితంగా తిర్కరిస్తూ మోదీ చేతులెత్తి దండం పెట్టారు. ప్రస్తుతం ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు.

## సుప్రీంకోర్టులో అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురు

**తన బెయిల్ మరో వారం రోజులు పొడిగించాలని కేజ్రీవాల్ పిటిషన్**

**రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లేందుకు అవకాశముందన్న సుప్రీం రిజిస్ట్రీ**

**అందుకే పిటిషన్ లిస్టింగ్‌కు నిరాకరించిన సుప్రీం రిజిస్ట్రీ**



మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తన మధ్యంతర బెయిల్‌ను మరో వారం రోజులు పొడిగించాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు విచారించే అవకాశం లేదు. ఎందుకంటే ఆయన దాఖలు చేసిన పిటిషన్ లిస్టింగ్‌కు సుప్రీం రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లేందుకు ఆయనకు స్వేచ్ఛ ఉందని తెలిపింది. అందుకే ఈ పిటిషన్ విచారణార్హమైనది కాదని పేర్కొంది.అనారోగ్య, వైద్య కారణాలతో మధ్యంతర బెయిల్ పొందిన కేజ్రీవాల్ జూన్ 2న కోర్టు ఎదుట లొంగిపోవాల్సి ఉంది. అయితే తనకు మరో వారం రోజులు గడువు పొడిగించాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని కోరారు. తాను జూన్ 9న లొంగిపోతానని పేర్కొన్నారు. కానీ సుప్రీంకోర్టులో ఆయనకు చుక్కెదురైంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ఇరుక్కోవడం ఖాయం... ఆయన పాత్రే కీలకం: కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి

### ట్యాపింగ్‌పై కేంద్రం స్పందించి సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్

### ఈ అంశం కేంద్రం పరిధిలోకి వస్తుందని వ్యాఖ్య

### బీఆర్ఎస్ అని పేరు మార్చడమే కేసీఆర్ పట్ల భస్మాసుర హస్తంగా మారిందన్న జీవన్ రెడ్డి

### కేసీఆర్ అధికారం కోల్పోవడానికి ఇది కూడా కారణమైందని వెల్లడి



ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ జరిగితే కేసీఆర్ ఇరుక్కోవడం ఖాయమని... ఇందులో ఆయన పాత్ర కీలకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన జగిత్యాలలో మీడియాతో మాట్లాడుతూ... ట్యాపింగ్ విషయంపై కేంద్రం స్పందించి సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అంశం కేంద్రం పరిధిలోకి వస్తుందన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి మేడిపల్లి సత్యం, జువ్వాడి నర్సింగరావు, కవ్వంపల్లి సత్యనారాయణ ఫోన్లు ట్యాప్ అయ్యాయనే అనుమానాలు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ అని పేరు మార్చడమే కేసీఆర్ పట్ల భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. కేసీఆర్ అధికారం కోల్పోవడానికి ఇది కూడా కారణమైందన్నారు.

ప్రధాని మోదీ మత రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై ఆయన విమర్శలు గుప్పించారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు మార్పు చేయడంతో పాటు వెనుకబడిన అన్ని వర్గాలకు... మతాలకు, అతీతంగా రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర గీతం నిర్మాణంలో మ్యూజిక్ డైరెక్టర్గా కీరవాణి ఉండటాన్ని బీఆర్ఎస్ తప్పుపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో ఆంధ్రా సినిమాలకు పన్ను మినహాయింపు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## తెలుగు సాహితికి కన్నడ కస్తూరి

మే 12 ఆదివారం ఒక సాహిత్యసభలో పాల్గొన డానికి హైదరాబాద్ వచ్చిన ప్రముఖ కన్నడ కవి, అనువాదకుడు లక్కూర్ సి. ఆనంద్ వారం తిరిగీ తిరక్కముందే మే 20 ఉదయం అకస్మికంగా మృతి చెందాడన్న వార్త, అటు కన్నడ సాహిత్య ప్రపంచంతో పాటు తెలుగు సాహిత్యప్రపంచాన్ని నివ్వెరపరిచింది. బంగారు గనులకు ప్రసిద్ధి చెందిన కర్నాటకలోని కోలార్ జిల్లా లక్కూర్ గ్రామంలో ఆనంద్ 44 సంవత్సరాల క్రితం జన్మించాడు. తల్లిదండ్రులు మునియమ్మ, చిన్నమ్మ. లక్కూర్‌లోనే ప్రాథమిక మాధ్యమిక విద్య అభ్యసించిన ఆనంద్ బెంగుళూరులో కన్నడ సాహిత్యంలో ఎం.ఎ. చేశాడు. అయితే ఆనంద్ మాతృభాష తెలుగు కావడం విశేషం. ఆనంద్ పదిహేనవ ఏట నుండే సాహిత్య రచనపై దృష్టిపెట్టాడు. కవిగా రచయితగా నిలదొక్కు కుంటున్న క్రమంలో తన ఇంటి పేరు వదిలేసి పుట్టిన ఊరు లక్కూరును పేరుకు ముందు చేర్చుకొని లక్కూర్ ఆనంద్‌గా ప్రాచుర్యం పొందాడు. బెంగలూరులోని కెంగేరి శేషాద్రిపురం కాలేజీలో కన్నడ అధ్యాప కుడిగా పనిచేసిన ఆనంద్, ఆ తర్వాత గుల్బర్గాలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో కన్నడ సాహిత్యంలో డాక్టరేట్ చేయడం కోసం పరిశోధక విద్యార్థిగా చేరాడు.

లక్కూర్ ఆనంద్ కన్నడ భాషలో అయిదు స్వీయ కవితా సంపుటులను వెలువరించాడు – ఆనంద్ కవితా సంపుటి ఊరిన ఏకాంత దీప (ఊరి ఏకాంత దీపం) కవితా సంపుటికి 2013లో సాహిత్య అకాడెమీ యువ పురస్కారం లభించింది. మాతంగి సంస్కృతి మీద పరిశోధన చేసి విమర్శ గ్రంథాన్ని వెలువరించాడు. కన్నడంలో బదలాయిసి, ఊరిద ఊరిగె, ఇప్పత్తర కల్లిన మేలె, బటవాడ యాగద రశీతి, ఇతి నిన్న విధేయను వంటి కవితాసంపుటాలు వెలువరించాడు. బెంగుళూరు సాహిత్య సభలకు వచ్చే తెలుగు కవులను, రచయితలను కలిసి సాహిత్యాన్ని కలబోసు కుని ఆనంద్, దాదాపు అరవై శాతం తెలుగు కవులు, రచయితలు అందరితోనూ ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు పెట్టుకున్నాడు. తన చేతికి అందివచ్చిన తెలుగు సాహి త్యాన్ని గొప్ప ఆరాధనాభావంతో చదువుకున్నాడు. దొరకని పుస్తకాలను ఆయా రచయితలకు, కవులకు ఒకటికి పదిసార్లు ఫోన్లు చేసి మరీ తెప్పించుకునేవాడు – వాటిలో నచ్చిన రచనలను అనువాదానికి పూనుకునే వాడు – మనుషుల్లోకి చొరబడి నలుగురినీ కలుపుకుని పోయే తత్త్వం ఉన్న ఆనంద్ కన్నడ రాష్ట్రంలో కవులు రచయితలకు తలలో నాలుకలా వున్నాడు. కన్నడ సాహిత్య పరిషత్తు వంటి అనేక సాహిత్య సంస్థలతో సన్నిహితంగా మెలిగి తెలుగు నుండి కన్నడంలోకి అనువదించిన అధిక గ్రంథాలు ముద్రణ పొందడానికి కారకుడయ్యాడు. తెలుగు సాహిత్యాన్ని అధ్యయనంచేసే క్రమంలో ఇతర కవులు, ప్రక్రియలతో పాటు తాను పుట్టిన కుదురు దళిత సాహిత్యంపైనా విశేష శ్రద్ధపెట్టాడు. దళిత కవులు మద్దూరి నగేష్ బాబు, పైడి తెరేష్ బాబు, ఎండ్లూరి సుధాకర్, కలేకూరి ప్రసాద్, గోరటి వెంకన్న, శిఖామణి, కత్తి పద్మారావు, జి.వి.రత్నాకర్ వంటి వారి రచనలను గొప్ప పూనికతో అనువాదాలు చేశాడు. చేరా 'స్మృతికిణాంకం', రాణి శివశంకర శర్మ 'లాస్ట్ బ్రాహ్మిణ్', నగ్నముని 'ఆకాశదేవర'... ఇంకా మధురాంతకం నరేంద్ర, జూపాక సుభద్ర, గోపిని కరుణాకర్, ఎండ్లూరి మానస, చిలుకూరి దేవపుత్ర, బండి నారాయణస్వామి... ఇలా తెలుగు సాహిత్యాన్ని ఆనంద్ తడమని తావులు లేవు. ఇలా సుమారు తెలుగు నుండి కన్నడంలోకి యాభై పై చిలుకు గ్రంథాలను ఆనంద్ అనువదించాడు. అయితే వీటిలో గ్రంథ రూపం పొంది బయటకువచ్చినవి కొన్నే. చాలా గ్రంథాలు ముద్రణకు సిద్ధం చేసి ఉన్నాయి. వీటిని ఆనంద్ మిత్రులు, కన్నడ సాహిత్య సంస్థలు పూనుకొని గ్రంథరూపం తెచ్చిన ప్పుడే ఆనంద్ చేసిన కృషి ఫలించినట్టు.

తెలుగు సాహిత్యాన్ని కన్నడంలోకి అనువ దించిన వారిలో ఆర్వీఎస్. సుందరం, స. రఘు నాథ్, చిదానందశాలై, వెంకటాపు సత్యం, ఆర్.రత్నయ్య, రోహిణీ సత్య, వీరభద్ర గౌడ వంటి వారి సరసన లక్కూర్ ఆనంద్ స్థానం సంపాదించుకోవడం ముదావ హమే అయినా దండ తెగిపోయినట్టు నడివయసులోనే జీవనజవనాశ్వం మీద నుండి ఆనంద్ నిట్టనిలువునా కూలిపోవడం గొప్ప సాహిత్య విషాదం. ఆనంద్ తెలుగు కవులతో ఎంతగా మమేకం అయ్యాడో ఆయన చనిపోయిన రోజున పత్తిపాక మోహన్ ఫేస్‌బుక్‌లో పెట్టిన పోస్ట్‌కు వచ్చిన స్పందనలే సాక్ష్యం. అందులో నూటికి ఎనభై స్పందనల్లో – నిన్న, మొన్న నాతో మాట్లాడాడని, పుస్తకాలు పంపమన్నాడని, కాపీరైటు యివ్వమన్నాడని, త్వరలో కలుద్దాం అన్నాడని... ఇదే సారాంశం! ఆశారాజు అయితే కెనడా నుండి, 'ఎప్పుడూ ఫోన్ చేసి, నాకు విసుగు పుట్టేదాకా ప్రేమించివాడు' అని రాసాడు. ఇక తెలుగు కవులు, రచయితలకు ఫోన్ చేసి విసుగు పుట్టించడానికి ఇపుడు లక్కూర్ ఆనంద్ మన మధ్య లేడు. తెలుగు సాహిత్యానికి కన్నడ కస్తూరి అలిమిన అతని అనువాదాలు మాత్రమే వున్నాయి.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు



సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.

**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది. లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

**నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి**

**పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి**

**స్ట్రెచింగ్ వ్యాయామాలతోనూ మంచి ఫలితాలు**



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ నూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# వైట్ అండ్ వైట్‌లో ఇచ్చి పడేసిందిగా



కవులు కాని వారు కూడా కాళిదాసులైపోతారు ఈ అందాన్ని చూస్తే. బికినీలు స్విమ్ సూట్లు వేస్తేనే హాట్ గా ఉన్నట్టా..? అప్పుడప్పుడు తెల్ల చొక్కాల్లో కూడా అంతే వేడి పెంచేయొచ్చు అని నిరూపిస్తోంది జాన్వీ కపూర్. ఈ స్టార్ డాటర్ అందం హొయలు మతులు చెడగొడుతున్నాయ్. కెరీర్ ఆరంభం చిట్టి పొట్టి నిక్కర్లతో మతులు చెడగొట్టిన జాన్వీ కపూర్ తనకంటూ భారీ ఫాలోయింగ్ వచ్చాక మాత్రం నెమ్మదిగా ఫ్యాషన్ సెన్స్ పరంగా పరిణతితో వ్యవహరిస్తోంది. డీసెంట్ గా కనిపిస్తూనే, మాస్ ని టచ్ చేయడమెలానో చేసి చూపిస్తోంది.తాజాగా వైట్ అండ్ వైట్ లుక్ లో జాన్వీ కపూర్ కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెట్టింది. సింపుల్ గా వైట్ డిజైనర్ షర్ట్ ధరించి కాంబినేషన్ బ్లాక్ జీన్స్ తో మెరిసిపోయింది ఈ బ్యూటీ. ఫ్రీస్టయిల్ లో తనలోని ఫ్యాషనిస్టా కంటెంట్ ని జాన్వీ ఎలివేట్ చేసిన తీరు ఆశ్చర్యపరిచింది. ఆ అందమైన నేరేడు కళ్లను చక్రాల్లా తిప్పుతూ హార్ట్ బీట్ ని లయ తప్పేలా చేసింది ఈ అమ్మడు. మొత్తానికి దేవర చిత్రంతో తెలుగు యువత గుండెల్ని ముక్క చెక్కలు చేయడమెలాగో ప్రాక్టికల్ గా చూపిస్తుందనే భావించాలి. ప్రస్తుతం ఈ హాట్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.



## నేహా మాలిక్ యొక్క స్టీమీ లుక్స్



## రుహి సింగ్ నుండి దవడ గ్లామర్ ట్రీట్

# సౌత్‌లో ఒక్క ఛాన్స్ కోసం తహతహ!



మునుపటితో పోలిస్తే ఇప్పుడు సౌత్ క్రేజ్ ఆకాశాన్ని తాకింది. బాలీవుడ్ తో పోలిస్తే సక్సెస్ రేటు సౌత్ లో ఎక్కువగా కనిపిస్తోంది. అంతేకాదు.. సౌత్ నుంచి పాన్ ఇండియా విజయాలు బాలీవుడ్ కి పాఠాలు నేర్పిస్తున్నాయి. ఇదే ఒరవడిలో ముంబై భామలంతా సౌత్ సినిమాల్లో నటించాలని తపించిపోతున్నారు. ఆలియా భట్, అనన్య పాండే, మృణాల్ ఠాకూర్ ఇప్పటికే తెలుగులో నటించేసారు. జాన్వీ కపూర్ దేవర చిత్రంతో డెబ్యూ అవుతోంది. ఖుషీ కపూర్ దక్షిణాది ఆరంగేట్రం కోసం బోని పాపా బిగ్ ప్లాన్స్ లో ఉన్నారు. సనయ కపూర్ కన్ను ఇప్పుడు సౌత్ పై ఉంది. ఆసక్తికరంగా వీరంతా కూడా ఆకాన్షా రంజన్ కపూర్ కి క్లోజ్ ఫ్రెండ్స్. ఆకాంక్ష రంజన్ కపూర్ రెండు సినిమాల కిడ్. కానీ తన పరిధులను విస్తరించడానికి కొత్త సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉంది. త్వరలో సందీప్ కిషన్ సరసన ఓ సినిమాతో తెలుగు వారికి పరిచయమవుతోంది. 2024 ఇప్పటివరకు చాలా మంచి సంవత్సరం.. తెలుగు పరిశ్రమలో అవకాశం దక్కడం ఆనందం కలిగించింది అని ఆకాంక్ష తెలిపింది. తాజా ఇంటర్వ్యూ లో నా స్నేహితురాళ్లు అందరూ సౌత్ ఫిల్మ్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు. ఎందుకంటే సౌత్ లో అద్భుత సినిమాలు చేస్తున్నారు! అంటూ ఆకాంక్ష కితాబిచ్చింది. తన తాజా సినిమా గురించి మాట్లాడే ముందు ఆకాంక్ష రాంజన్ 2020 నెట్‌ఫ్లిక్స్ ఇండియా చిత్రం గిల్టీతో అరంగేట్రం చేయడం.. తర్వాత 2021 వెబ్ సిరీస్ -రే%--% ..2022 నెట్‌ఫ్లిక్స్ ఇండియా చిత్రం %--%మోనికా, ఓ మై డార్లింగ్%--%లో నటించడం గురించి ప్రస్తావించింది. ప్రస్తుతం సందీప్ కిషన్ సరసన %జు% కుమార్ %--%మాయ వన్- లో నటిస్తోంది. సివి కుమార్ 2017 చిత్రం మాయవన్‌కి ఇది సీక్వెల్.

నేను ఇప్పటివరకు నా పని, కుటుంబం, స్నేహితులు, ప్రతిదీ బ్యాలెన్స్ చేయగలిగాను. ఇది నాకు చాలా శాంతి ఆనందాన్ని ఇస్తుంది. ఇలా ఉండటానికే నేను ఇష్టపడతాను అని తెలిపింది. మాయ వన్‌తో తన దక్షిణాది ఆరంగేట్రం గురించి ప్రస్తావిస్తూ ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోందని తెలిపింది.గత మూడు సంవత్సరాలలో మీ జీవితం ఏమైనా మారిందా? అని ప్రశ్నిస్తే.. ఇలా చెప్పింది, ఒక విధంగా ఏమీ లేదు. నా స్నేహితులు, కలలు, ఆశలు, ఆకాంక్షలు, కృషి అలాగే ఉంటాయి. కాబట్టి, ఆ కోణంలో ఏమీ మారలేదు. కానీ నా కెరీర్‌లో ఇంత పెద్ద మైలురాళ్ళు ఉన్నాయి. ఇటీవల అంతా మారిపోయింది. చివరకు నేను ఎప్పుడూ కలలుగన్న జీవితాన్ని గడుపుతున్నాను. నేను కూడా పెద్ద తెరపై అరంగేట్రం చేయడం ఆనందాన్నిస్తోంది%----% అని ఎగ్జయిట్ అయింది ఈ బ్యూటీ.

ఇంకెన్ని తెలుగు ప్రాజెక్ట్ లో నటిస్తున్నారు? అని ప్రశ్నించగా, ఈ సంవత్సరం చివరి నాటికి నేను మరిన్ని చిత్రాలను ప్రకటించగలనని ఆశిస్తున్నాను. తెలుగు వారు ఇప్పుడే నన్ను వదిలించుకోలేరు... అంటూ కాన్ఫిడెన్స్ ని వ్యక్తం చేసింది.